RNI TELTEL/2024/89620

నేటి
# శుభోదయం
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 13, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, మంగళవారం - 14 - ఏప్రిల్ - 2026 , వెల రూ.5/-







## మహిళా రిజర్వేషన్లపై రేవంత్ రెడ్డి అవగాహన లోపంతో మాట్లాడుతున్నారు

‘మీరు చేస్తే తప్పుకాదు.. మేము చేస్తే తప్పా?’
ప్రధానమంత్రి నరేంద్రమోదీకి మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ఎక్స్ పోస్టుపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు.
మహిళా రిజర్వేషన్లపైన సీఎం రేవంత్ రెడ్డి అవగాహన లోపంతో మాట్లాడుతున్నారని తెలిపారు.
మహిళల రిజర్వేషన్ల గురించి కాంగ్రెస్ ఎందుకు పట్టించుకోలేదు..



ప్రధానమంత్రి నరేంద్రమోదీకి మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ఎక్స్ పోస్టుపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. మహిళా రిజర్వేషన్లపైన సీఎం రేవంత్ రెడ్డి అవగాహన లోపంతో మాట్లాడుతున్నారని తెలిపారు. 15, 16, 17 తేదీల్లో పార్లమెంట్‌లో జరిగే చర్చలో అందరు ఎంపీలు మాట్లాడవచ్చని వెల్లడించారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నిర్ణయం తీసుకున్నారని వివరించారు. మహిళా రిజర్వేషన్లపై రాజకీయాలు చేయొద్దని కాంగ్రెస్‌ని కోరారు.దశాబ్దాలుగా కాంగ్రెస్ పరిపాలన చేసిందని.. మిగతా 2లో

- ★మహిళా రిజర్వేషన్లు, డీ లిమిటేషన్‌పై మోదీని ప్రశ్నించిన రేవంత్
- ★మహిళా రిజర్వషన్ల ముసుగులో డీలిమిటేషన్ ముందుకు తీసుకురావడం సరికాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానికి ట్వీట్ చేశారు.
- ★డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలతో పాటు చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని ఈ నిర్ణయంతో బీజేపీకి తాత్కాలికంగా లాభం జరగవచ్చు కానీ కానీ దీర్ఘకాలంలో దేశానికి నష్టం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.
- ★ఈ మేరకు డీలిమిటేషన్ విషయంలో ప్రధాని నరేంద్ర మోడీకి ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.
- ★మహిళా రిజర్వేషన్లు, డిలిమిటేషన్ వేర్వేరు అంశాలని, మహిళా కోటాను వెంటనే అమలు చేస్తే స్వాగతిస్తాం. కానీ మహిళా రిజర్వేషన్లను ఒక ముసుగుగా ఉపయోగించి జనాభా ఆధారితంగా లోక్‌సభ స్థానాల డిలిమిటేషన్‌ను ముందుకు తీసుకురావడం సరికాదన్నారు.
- ★పార్టీ ప్రయోజనాల కంటే జాతీయ ప్రయోజనం ముఖ్యం అని డిలిమిటేషన్‌కు ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలన్నారు.
- ★లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై జాతీయ ఏకాభిప్రాయం అవసరం అని ఈ విషయంలో అన్ని పార్టీలతో చర్చించాలని సూచించారు.

## బీజేపీకి లాభం కోసం
# దేశానికి నష్టం వద్దు

**డిలిమిటేషన్ పై మోడీకి రేవంత్ రెడ్డి ట్వీట్**

**పార్టీ కంటే జాతీయ ప్రయోజనం ముఖ్యం**

**డీలిమిటేషన్‌తో అనుసంధానం చేయడం సరైంది కాదు**

**దక్షిణాది రాష్ట్రాలు, చిన్న రాష్ట్రాలకు అన్యాయం**



డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలతో పాటు చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని ఈ నిర్ణయంతో బీజేపీకి తాత్కాలికంగా లాభం జరగవచ్చు కానీ కానీ దీర్ఘకాలంలో దేశానికి నష్టం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ మేరకు డీలిమిటేషన్ విషయంలో ప్రధాని నరేంద్ర మోడీకి ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. మహిళా రిజర్వేషన్లు, డిలిమిటేషన్ వేర్వేరు అంశాలని, మహిళా కోటాను వెంటనే అమలు చేస్తే స్వాగతిస్తాం. కానీ మహిళా రిజర్వేషన్లను ఒక ముసుగుగా ఉపయోగించి జనాభా ఆధారితంగా లోక్‌సభ స్థానాల డిలిమిటేషన్‌ను ముందుకు తీసుకురావడం సరికాదన్నారు .పార్టీ ప్రయోజనాల కంటే జాతీయ ప్రయోజనం ముఖ్యం అని డిలిమిటేషన్?కు ప్రత్యామ్నాయ మార్గాలు మిగతా 2లో

## ఆర్టీసీని విలీనం చేయాలి



- ❄సీఎం రేవంత్ రెడ్డికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని లేఖ
- ❄టీజీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని, పలు కార్మికుల ప్రధాన డిమాండ్లలతో ఆర్టీసీ కార్మికులు సమ్మెకు వెళ్లకుండా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కోరారు.
- ❄ఏప్రిల్ 13వ తేదీన లేబర్ కమిషన్ వద్ద జరిగే సమావేశానికి ఆర్టీసీ యాజమాన్యం హాజరై సమ్మె నివారణకు చర్చలు జరిపి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సూచించారు.

టీజీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహిం చాలని, పలు కార్మికుల మిగతా 2లో

## పోప్ లియోకు క్రైమ్స్ అంటే చాలా ఇష్టం!



- ●అణ్వాయుధాలను వ్యతిరేకించరు.. నాకు నచ్చలేదు: డొనాల్డ్ ట్రంప్
- ●అమెరికా- ఇరాన్ మధ్య ఇస్లామాబాద్ వేదికగా జరిగిన చర్చలు విఫలం కావడంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏం చేయబోతున్నారని పలు దేశాల్లో ఉత్కంఠ నెలకొంది.

అమెరికా- ఇరాన్ మధ్య ఇస్లామాబాద్ వేదికగా జరిగిన చర్చలు విఫలం కావడంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏం చేయబోతున్నారని పలు దేశాల్లో ఉత్కంఠ నెలకొంది. మిగతా 2లో

## ‘ఆధునిక కాలపు హిట్లర్’ నెతన్యాహు : టర్కీ



- ● ఇజ్రాయిల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహును ‘ఆధునిక కాలపు హిట్లర్’గా టర్కీ అభివర్ణించింది.
- ●టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్ వ్యాఖ్యలపై ఇరు దేశాల మధ్య పెరుగుతున్న మాటల యుద్ధంపై టర్కీ విదేశాంగ మంత్రిత్వ శాఖ తీవ్రంగా స్పందించింది.

అంకారా: ఇజ్రాయిల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహును ‘ఆధునిక కాలపు హిట్లర్’గా టర్కీ అభివర్ణించింది. టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్ వ్యాఖ్యలపై మిగతా 2లో

## లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన రాజ్యాంగంపై దాడి



- ⌘లోక్‌సభ లో సీట్ల సంఖ్యను పెంచేందుకు చేపట్టిన నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ ‘రాజ్యాంగంపై దాడి’ గా అభివర్ణించారు.
- ⌘అదేవిధంగా ‘నారీ శక్తి వందన్ అధినియమ్’ కు సవరణను ప్రవేశపెట్టిన సమయంపై కేంద్రాన్ని ఆమె ప్రశ్నించారు.

లోక్‌సభ లో సీట్ల సంఖ్యను పెంచేందుకు చేపట్టిన నియోజకవర్గాల మిగతా 2లో




## రాష్ట్రంలో కాంగ్రెస్ ‘దోచుకో-దాచుకో’ పథకం నడిపిస్తోంది

- ❖రూ.వేల కోట్ల అవినీతిలో సీఎం కుటుంబం
- ❖సింగరేణి కాంట్రాక్టుల్లో సెట్ విజిట్ పేరుతో దోచుకుంటున్నారు
- ❖మంచిర్యాల జిల్లా పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ‘దోచుకో-దాచుకో’ అనే కొత్త పథకాన్ని ప్రారంభించిందని, ముఖ్యమంత్రి నుంచి మిగతా 2లో



నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక
మంగళవారం - 14 - ఏప్రిల్ - 2026

# బీజేపీకి లాభం కోసం దేశానికి నష్టం వద్దు

ఆలోచించాలన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై జాతీయ ఏకాభిప్రాయం అవసరం అని ఈ విషయంలో అన్ని పార్టీలతో చర్చించాలని సూచించారు. ప్రత్యామ్నాయ నమూనాలను సైతం రేవంత్ రెడ్డి షేర్ చేశారు. డిలిమిటేషన్ కు జీఎస్డీపీ (రాష్ట్ర స్థూల ఉత్పత్తి) పార్ములాను సూచించారు. ప్రగతిశీల రాష్ట్రాలకు పొలిటికల్ డివిడెంట్ దక్కాలని 50-50 గ్రోత్ ఫార్ములాను సూచించారు.మహిళా రిజర్వేషన్లు, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాశారు.మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ వేర్వేరు అంశాలని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ల అమలును ఆలస్యం చేయకూడదని అభిప్రాయపడ్డారు. సీఎం రేవంత్ తన లేఖలో మహిళా రిజర్వేషన్లకు దేశవ్యాప్తంగా విస్తృత మద్దతు ఉందని పేర్కొన్నారు. రాష్ట్రాల వారీగా అసెంబ్లీ స్థానాల్లో మహిళా కోటాను తక్షణమే అమలు చేస్తే, దేశమంతా స్వాగతిస్తుందని తెలిపారు. ఈ అంశాన్ని డీలిమిటేషన్‌తో అనుసంధానం చేయడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు.లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ఆందోళనలు వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపదికన మాత్రమే డీలిమిటేషన్ చేపడితే.. దక్షిణాది రాష్ట్రాలతో పాటు చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. ఈ ప్రక్రియ తాత్కాలికంగా కొన్ని రాజకీయ పార్టీలకు, ముఖ్యంగా బీజేపీకి లాభం చేకూర్చవచ్చని.. కానీ దీర్ఘకాలంలో దేశానికి నష్టం కలిగించే ప్రమాదం ఉందని తెలిపారు. పార్టీ ప్రయోజనాల కంటే జాతీయ ప్రయోజనాలే ముఖ్యమని సీఎం స్పష్టం చేశారు. లోక్‌సభ డీలిమిటేషన్ విషయంలో కేవలం జనాభా నిష్పత్తి ఆధారిత విధానాన్ని కాకుండా.. ఇతర ప్రత్యామ్నాయ నమూనాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను గౌరవిస్తూ జాతీయ స్థాయిలో ఏకాభిప్రాయం సాధించాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్ తన లేఖలో పేర్కొన్నారు. దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సమగ్ర చర్చలు జరిపి నిర్ణయం తీసుకోవాలని ప్రధాని మోడీని కోరారు.మహిళా రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళా రిజర్వేషన్ల పెంపు, డీ లిమిటేషన్ వేరువేరు అంశాలు అంటూ ప్రధాని మోదీకి ప్రశ్నలు సంధించారు సీఎం రేవంత్. మహిళా రిజర్వేషన్‌ను అంశాన్ని తప్పుదారి పట్టిస్తున్నారు అంటూ ఘాటు విమర్శలు చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా..'మహిళా రిజర్వేషన్ల పెంపు, డీ లిమిటేషన్ వేరువేరు అంశాలు. మహిళా రిజర్వేషన్లకు దేశమంతా మద్దతు ఇస్తుంది. కానీ, లోక్‌సభ సీట్ల పునర్విభజనపై అనేక సందేహాలు ఉన్నాయి. రాష్ట్రాల వారీగా అసెంబ్లీ సీట్లకు మహిళా కోటాను వెంటనే అమలు చేయాలి. మహిళా రిజర్వేషన్‌ను అంశాన్ని తప్పుదారి పట్టిస్తున్నారు. జనాభా ఆధారంగా లోక్‌సభ పునర్విభజనను ముందుకు తెచ్చే ప్రయత్నాలు ఆపాలి. బీజేపీ చేసే ప్రయత్నం బీజేపీకి మాత్రమే లాభం. బీజేపీ కుట్రతో దక్షిణాది రాష్ట్రాలు, చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుంది. బీజేపీ చర్య దేశాన్ని బలహీనపరుస్తుంది. పార్టీ ప్రయోజనాల కన్నా జాతీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇవ్వాలి' అంటూ వ్యాఖ్యలు చేశారు.మరోవైపు.. ఢిల్లీలో నారీ శక్తి వందన్ సమ్మేళన్ కార్యక్రమం మోదీ ప్రసంగిస్తున్న సమయంలో సీఎం రేవంత్ ఇలా వ్యాఖ్యలు చేయడం విశేషం. పార్లమెంటు కొత్త చరిత్ర లిఖించడానికి చేరువలో ఉందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. 21వ శతాబ్దం మహిళలకు చెందిందని చెప్పారు. 21వ శతాబ్దంలో అతి కీలకమైన నిర్ణయం తీసుకోబోతున్నామని పేర్కొన్నారు. కేంద్రం తీసుకునే నిర్ణయం మహిళలకు అంకితం చేస్తున్నామని తెలిపారు. ఇకపై ప్రతి నెలా 9వ తేదీన ఒక ప్రాంతంలో రైతులకు పాసు పుస్తకాలు అందిస్తామని సీఎం మాటిచ్చారు. 2027 మార్చి నాటికి కోటి 12 లక్షల పాస్ పుస్తకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఏడాది జులై నాటికి 32 లక్షల పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తామన్నారు. ఈ సందర్భంగా మత్స్యకారుల జీవనోపాధిపై సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. తమిళనాడు జాలర్లు ఆంధ్రా తీరంలోకి వస్తే ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమన్నారు. ఆంధ్రా మత్స్యకారుల జీవితాలపై దెబ్బకొడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఇక గత ప్రభుత్వం అన్ని వ్యవస్థల్నీ సర్వనాశనం చేసిందని దుయ్యబట్టారు.ఆంధ్రప్రదేశ్ లోనే కాదు దేశంలోనే వన్ ఆఫ్ ది బెస్ట్ బీచ్ అని, ఎంతో క్లీన్ బీచ్ కూడా అన్నారు. మున్ముందు గోవా తరహాలో సూర్యలంక బీచ్ పర్యాటకం అభివృద్ధి చెందుతుందన్నారు. సూర్యలంక బీచ్ ను మరింత సుందరంగా మారుస్తామన్నారు. ఫలితంగా ఆదాయం పెరుగుతుందని, ఉద్యోగాలు ఎక్కువ వస్తాయని తెలిపారు.ఆస్తుల కోసం తల్లి చెల్లిని రోడ్డుకీడ్చిన వ్యక్తిని ఎవ్వరూ ఆదర్శంగా తీసుకోవద్దని సీఎం చంద్రబాబు సూచించారు. బాబాయ్ ను చంపి ఆ నేరం తనపై వేశాడని దుయ్యబట్టారు. అమరావతిపై కనీస సభ్యత లేకుండా జగన్ నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నాడని విమర్శించారు. నాడు మూడు రాజధానులతో అయోమయం సృష్టించి.. నేడు మావిగన్ స్వరం అందుకున్నాడని, అమరావతిపై జగన్ కక్షగట్టాడన్నారు. అమరావతి విషయంలో న్యాయం, ధర్మం, చట్టం గెలిచాయని, ఇక అజేయంగా ముందుకు సాగుతుందన్నారు. ఏపీకి అమరావతిని రాజధానిని చేస్తూ.. కేంద్రం రాజముద్ర వేసిందని, ఇక దానిని ఎవ్వరూ ఏం చేయలేరన్నారు. కొందరు అమరావతిని కట్టలేమని విమర్శిస్తున్నారని, వారందరికీ చేతల్లో సమాధానం చెప్తానన్నారు. ప్రజా రాజధాని, దేవతల రాజధాని అమరావతిని హైదరాబాద్ ను తలదన్నేలా అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. 1000 మంది సైకోలు వచ్చినా అమరావతి ఆగదని సీఎం స్పష్టం చేశారు.బాపట్ల జిల్లా వేమూరులో నిర్వహించిన 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేసి, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఇదే వేదిక నుంచి గత ప్రభుత్వ పాలనపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్ వంటి సైకోలు ఎంతమంది వచ్చినా అమరావతి నిర్మాణం ఆగదని స్పష్టం చేశారు. అటు, రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన తమ ప్రభుత్వ దార్శనికతను ప్రజలకు వివరించారు. అధికారుల పనితీరును సమీక్షిస్తూనే, వేమూరు నియోజకవర్గానికి పలు అభివృద్ధి పథకాలను మంజూరు చేశారు.భూమి అనేది ఆస్తి మాత్రమే కాదని, ప్రతి ఒక్కరి జీవనాధారం, గౌరవం, భద్రత అని చంద్రబాబు అన్నారు.

# మీ ప్రభుత్వం రైతుల కోసమా? దళారుల కోసమా?

హరీశ్ రావు వెంట సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, స్థానిక నాయకులు, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ... ఏటిగడ్డ సంఘం తదితర గ్రామాల రైతులు తమ శనగలు కొనడం లేదని మా దృష్టికి తీసుకురావడంతో, ఇక్కడి డీకరెంటు ఇవ్వరు, రైతుబంధు వేయరు, బోనస్ ఇవ్వరు, పండిన పంటను మద్దతు ధరకు కొనరు.. మీ ప్రభుత్వం రైతుల కోసమా? లేక కాంట్రాక్టర్లు, దళారుల కోసమా? అని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ప్రశ్నించారు. ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి జొన్నలు, సన్ ఫ్లవర్, వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని అన్నారు.సంగారెడ్డి నియోజకవర్గం సదాశివపేట రైతు సేవా కేంద్రంలోని శనగల కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు సందర్శించారు. కోటా అయిపోయిం దంటూ కొనుగోళ్లు నిలిపివేయడంతో వారం రోజులుగా అక్కడే పడిగాపులు కాస్తున్న రైతుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎందుకు కొనుగోలు చేయడం లేదని అధికారులను నిలదీశారు. హరీశ్ రావు వెంట సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, స్థానిక నాయకులు, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ... ఏటిగడ్డ సంఘం తదితర గ్రామాల రైతులు తమ శనగలు కొనడం లేదని మా దృష్టికి తీసుకురావడంతో, ఇక్కడి డీసీఎంఎస్ సెంటర్ కు వచ్చామని తెలిపారు. రైతులను, నిర్వాహకులను అడిగితే కోటా అయిపోయిందని చెబుతున్నారని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం రైతులకు విత్తనాలు, ఎరువులు ఇవ్వలేకపోతోందిన తెలిపారు. సకాలంలో రైతుబంధు ఇవ్వకపోగా.. కనీసం పండిన పంటను మద్దతు ధరకు కొనే పరిస్థితిలో కూడా లేదని. ఇది ముమ్మాటికీ రైతు వ్యతిరేక ప్రభుత్వమని మండిపడ్డారు.ముఖ్యమంత్రి, మంత్రులు గల్లీకి తక్కువ.. ఢిల్లీకి ఎక్కువ అన్నట్లుగా తయారయ్యారని హరీశ్‌రావు విమర్శించారు. గాలి మోటార్లలో తిరుగుతూ కేరళ, ఢిల్లీ పర్యటనల్లో ఉన్న బిజీలో వారికి రైతుల కష్టాలు పట్టడం లేదని విమర్శించారు. భూమి మీద తిరుగుడు తక్కువైపోయి గాలి మోటార్ల తిరుగుడు ఎక్కువైపోయిందన్నారు. సదాశివపేటలో కొత్తగా శనగలు కొనకపోగా, ఇప్పటికే కొన్న శనగలను కూడా బిల్లులు కావడం లేదని బస్తాలు ఖాళీ చేసి రైతులకే వెనక్కి ఇచ్చేస్తున్నారని మండిపడ్డారు. వారం రోజుల నుంచి పడిగాపులు కాస్తున్నామని మొగలయ్య లాంటి రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలని సూచించారు.మార్కెటింగ్ శాఖ మంత్రి, సివిల్ సప్లైస్ మంత్రి, ముఖ్యమంత్రి ఎక్కడికి పోయారని హరీశ్‌రావు ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంకా 60 వేల క్వింటాళ్ల శనగలు రైతుల దగ్గర ఉన్నాయి. వెంటనే రూ. 5870 మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయాలన్నారు. లేదంటే రైతులు బయట అమ్ముకుని క్వింటాల్ కు రూ. 1000 చొప్పున, ఎకరానికి పది వేల రూపాయలు నష్టపోతారని అన్నారు. రాష్ట్రంలో 11 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పండితే, సగం కొనుగోలు కేంద్రాలు కూడా ప్రారంభం కాలేదని తెలిపారు. సంచులు లేవని, టోకెన్లు ఆపేశారని చెబుతున్నారన్నారు. మద్దతు ధర రూ. 2400 ఉంటే రూ. 1600-1700 కే అమ్ముకుని రైతులు మోసపోతున్నారని తెలిపారు. జొన్నల కొనుగోలుపై ప్రభుత్వం ఇంతవరకు నిర్ణయమే తీసుకోలేదని అన్నారు.ఆరుగాలం కష్టపడ్డ రైతులు పక్క రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటకకు వెళ్లి సగం ధరకే జొన్నలు అమ్ముకునే దుస్థితి వచ్చిందని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. వడ్లు కూడా రోడ్ల మీదనే ఉన్నాయన్నారు. ఎన్నికల ముందు రైతు డిక్లరేషన్ లో ప్రతి పంటకు బోనస్ ఇస్తామన్న కాంగ్రెస్.. ఇప్పుడు బోనస్ ఎగ్గొట్టి ఆ మాటను బోగస్ చేసిందని విమర్శించారు. మక్కలు, కందులు, శనగలు, జొన్నలకు బోనస్ ఇవ్వడం లేదని అన్నారు. కనీసం సన్న వడ్లకైనా ఈ యాసంగిలో బోనస్ ఇస్తారా లేదా స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. గత యాసంగి బోనస్ వెంటనే విడుదల చేయాలన్నారు. ముఖ్యమంత్రి ఢిల్లీ, కేరళ టూర్లు ఆపి రైతుల కష్టాల మీద రివ్యూ చేయాలని డిమాండ్ చేశారు.భూములు, కాంట్రాక్టులు, కమిషన్ల మీద రివ్యూలు చేస్తారు తప్ప గరీబ్ రైతుల కోసం మీకు సమయం దొరకదా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. కొనుగోళ్లు ఆగిపోయాయన్న కనీస సమాచారం మీ ఇంటెలిజెన్స్ మీకు చెప్పడం లేదా అని నిలదీశారు. రోజుకు కేవలం 10 గంటల కరెంటే ఇస్తున్నారని ఇక్కడ మల్లేషం అనే రైతు చెబుతున్నాడని తెలిపారు. .

# ఈ మూడు నిర్మాణాల్లో సమస్యలు ఒకే విధంగా ఉన్నాయి

కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల పునరుద్ధరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. పునరుద్ధరణ పనులను వేగవంతం చేసేందుకు నీటిపారుదల రంగ నిపుణుడు కల్నల్ పరీక్షిత్ మెహ్రా కన్వీనర్‌గా ఉన్నతస్థాయి స్టీరింగ్ కమిటీని తక్షణమే ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.ఈ కమిటీ వారానికి రెండుసార్లు సమావేశమై ఎప్పటికప్పుడు పనుల పురోగతిని సమీక్షిస్తుందన్నారు. అవసరమైతే తాను ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సమావేశాల్లో పాల్గొని పురోగతిని సమీక్షిస్తానని ఉత్తమ్ వెల్లడించారు. ప్రతిరోజూ పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారిని కూడా నియమిస్తామన్నారు. పునరుద్ధరణ పనులను వేగవంతం చేసేందుకు సంబంధిత అధికారులతో ఆదివారం సచివాలయంలో మంత్రి ఉత్తమ్ ప్రత్యేకంగా సమీక్షించారు.నీటిపారుదల శాఖ ప్రధాన కార్యదర్శి ఇ.శ్రీధర్, నీటిపారుదల శాఖా సలహాదారుడు ఆదిత్యదాస్‌నాథ్, జాయింట్ సెక్రటరీ కె.శ్రీనివాస్, టన్నెల్ నిపుణుడు పరీక్షిత్ మెహ్రా, ఈఎన్సీలు రమేశ్‌బాబు, శ్రీనివాస్, సీడబ్ల్యూపీఆర్ఎస్ అదనపు సంచాలకులు సెల్వబాలన్ తదితరులు పాల్గొన్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ), విజిలెన్స్ కమిషన్ వంటి చట్టబద్ధ సంస్థలు ఇప్పటికే మూడు బరాజ్‌ల ఫౌండేషన్, డిజైన్, ప్రణాళిక, అమలు అంశాల్లో తీవ్రమైన లోపాలను గుర్తించినట్టు మంత్రి తెలిపారు. ఈ మూడు నిర్మాణాల్లో సమస్యలు ఒకే విధంగా ఉన్నాయన్నారు. కేఎల్ఐఎస్ మరమ్మతుల పూర్తి ప్రక్రియలో 2027, 2028 సంవత్సరాలను కీలకంగా పరిగణిం చాలని అధికారులను మంత్రి ఆదేశించారు.నిర్దేశిత గడువులోనే అన్నారం, సుందిళ్ల పనులు పూర్తవుతాయని, అదే సమయంలో మేడిగడ్డలో కొంత భాగాన్నీ పూర్తి చేయగలమనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కొత్త డిజైన్లకు సంబంధించి ప్రభుత్వం ఇప్పటికే డిజైన్ కన్సల్టెంట్‌గా ఏఎఫ్‌ఆర్‌పై ఇండియాను ఎంపిక చేసి, ఐఐటీ ముంబైతో సంయుక్తంగా పనిచేయాలని నిర్ణయించిందన్నారు. డిజైన్ బృందం రాత్రింబవళ్లు పనిచేసి వారం రోజుల్లో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.పరీక్షిత్ మెహ్రాతో నిరంతరం సంప్రదింపులో ఉండాలని, ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కన్సల్టెంట్లకు సూచించారు. డిజైన్ ప్రక్రియకు సంబంధించిన భూభౌతిక, భూసాంకేతిక, మట్టి, హైడ్రాలిక్ మోడలింగ్ వంటి అన్ని అధ్యయనాలు సమగ్రంగా నిర్వహిస్తారన్నారు. అవసరమైన అన్ని పరీక్షలు, డేటా అత్యవసర ప్రాధాన్యంతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పుణెలోని కేంద్ర జల మరియు విద్యుత్ పరిశోధన సంస్థ (సీడబ్ల్యూపీఆర్ఎస్) పరీక్షలు, అధ్యయనాల బాధ్యత చూస్తుందని మంత్రి ఉత్తమ్ తెలిపారు. కాళేశ్వరం బరాజ్‌ల పునరుద్ధరణ పనులను అత్యున్నత ప్రాధాన్యంగా పరిగణించాలన్నారు. ప్రభుత్వ సలహాదారు

# 21వ శతాబ్దంలో తీసుకున్న నిర్ణయాల్లో ఒకటిగా చరిత్రలో నిలిచిపోతుంది

దేశ రాజధాని వేదికగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. త్వరలో అతిపెద్ద చారిత్రాత్మక నిర్ణయాన్ని తీసుకోబోతోన్నామని అన్నారు. 21వ శతాబ్దంలో తీసుకున్న నిర్ణయాల్లోఒకటిగా చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు.ఇది దేశాభివృద్ధికి మరింత ఊపునిస్తుందని, మహిళల భాగస్వామ్యాన్ని గణనీయంగా పెంచుతుందని ఆయన తేల్చి చెప్పారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలను మలుపు తిప్పుతుందని అన్నారు.ఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన నారీ శక్తి వందన్ సమ్మేళన్ లో మోదీ మాట్లాడారు. మహిళా రిజర్వేషన్ల బిల్లును 21వ శతాబ్దపు అత్యంత ప్రముఖ నిర్ణయాల్లో ఒకటిగా అభివర్ణించారు. ఈ ప్రతిపాదిత చట్టం నారీ శక్తికి అంకితం చేస్తామని, ఇదొక చారిత్రాత్మక ముందడుగు అవుతుందని స్పష్టం చేశారు, దేశ పురోగతిలో అనేక కీలక మైలురాళ్లను అధిగమిస్తున్న తరుణంలో మహిళా రిజర్వేషన్ బిల్లు అత్యంత అవసరమని అన్నారు.పాలన, నిర్ణయాల ప్రక్రియలో సామాజిక న్యాయాన్ని ఒక ముఖ్య, అంతర్భాగ అంశంగా మార్చడంలో ఈ బిల్లు కీలక పాత్ర పోషిస్తుందని మోదీ వివరించారు. ఈ బిల్లును ఆమోదించడంతో దేశ పార్లమెంట్ ఒక కొత్త చరిత్రను సృష్టించడానికి సిద్ధంగా ఉందని అన్నారు. సమానత్వం గల భారత్ కోసం, సామాజిక న్యాయం అనేది నినాదాలకు మాత్రమే పరిమితం కాకూడదనేది తమ అభిప్రాయమని చెప్పారు. పాలనాపరమైన నిర్ణయాల ప్రక్రియలో మహిళలు భాగస్వామ్యులయ్యే సంకల్పానికి ఇది నాంది పలుకుతుందని పేర్కొన్నారు.మహిళల ప్రాతినిథ్యంపై దశాబ్దాలుగా అసెంబ్లీల నుండి పార్లమెంట్ వరకు ఉన్న నిరీక్షణకు ఈ చట్టం తెరదించుతుందని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య నిర్మాణాలలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందని, దశాబ్దాలుగా చాలామంది ఇదే అభిప్రాయాన్ని తెలియజేస్తోన్నారని గుర్తు చేశారు. ఈ విషయం దాదాపు నాలుగు దశాబ్దాలుగా చర్చలో ఉందని, అన్ని రాజకీయ పార్టీల కృషి ఇందులో ఉందని ఆయన వివరించారు. ప్రతి పార్టీ తమదైన పద్ధతిలో ఈ ఆలోచనను ముందుకు తీసుకెళ్ళిందని వ్యాఖ్యానించారు.మహిళా సాధికారత చట్టాన్ని 2029 నాటికి అమలు చేయాలని ప్రజాప్రతినిధుల నుండి ఏకగ్రీవ డిమాండ్ వచ్చిందని ప్రధాని వెల్లడించారు. ఈ అంశంపై ఏప్రిల్ 16 నుండి పార్లమెంటులో సమగ్ర చర్చ జరుగుతుందని పేర్కొన్నారు. మహిళల సాధికారత ప్రయోజనం కోసం అన్ని పార్టీలు కలిసికట్టుగా ముందుకు సాగుతాయనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. పరస్పర సహకారం, భాగస్వామ్యంతో ముందుకు సాగాలనేదే తమ ప్రయత్నమని, అందరి ఆకాంక్ష కూడా అదే అవుతుందని అంచనా వేశారు.21 శతాబ్దంలో తీసుకునే అతిపెద్ద నిర్ణయాలలో మహిళా రిజర్వేషన్ల బిల్లు ప్రధానమైనదని ప్రధాని మోదీ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఢిల్లీలో నిర్వహించిన నారీ శక్తి వందన్ సమ్మేళనంలో మోదీ పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్లపై రేవంత్ రెడ్డి అవగాహన లోపంతో మాట్లాడుతున్నారు

అంబేద్కర్ చెప్పిన మహిళల రిజర్వేషన్ల గురించి ఎందుకు పట్టించుకోలేదని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మహిళలకు రిజర్వేషన్లు తీసుకువస్తుంటే కోడి గుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం కాంగ్రెస్ నేతలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. 70 కోట్ల మంది మహిళల గౌరవాన్ని పెంచాలని.. వారికి హక్కులు కల్పించాలని రిజర్వేషన్లు తీసుకువస్తున్నామని చెప్పారు. తాము దక్షిణాదిలోనే ఉన్నామని.. ఎవరికీ అన్యాయం జరగకుండా మోదీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని వెల్లడించారు.

డీలిమిటేషన్ చేయాల్సిందే..

మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలంటే డీలిమిటేషన్ చేయాల్సిందేనని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నేతలు మహిళా రిజర్వేషన్లకు సహకరిం చాలని కోరారు. పూర్తిస్థాయి సెన్సెస్ రావాలంటే రెండు సంవత్సరాల సమయం పడుతుందని.. మిడిమిడి జ్ఞానంతో మాట్లాడవద్దని హితవు పలికారు. వారానికి ఒకసారి ఢిల్లీకి సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు వెళ్తున్నారో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక కార్పొరేషన్ పదవి ఇవ్వాలన్న ఢిల్లీకి కట్టలు మోయాలని విమర్శించారు. బీజేపీ విధానం అది కాదని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలు ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.డీలిమిటేషన్ పై సీఎం రేవంత్‌రెడ్డి అభ్యంతరాలేంటని ప్రశ్నించారు కేంద్రమంత్రి, బీజేపీ ఎంపీ కిషన్‌రెడ్డి. యూపీఏ హయాంలో పునర్విభజన చేస్తే తప్పు కాదు,, తాము చేస్తే తప్పా?, ూ×= ప్రక్రియ గతంలో వాళ్ళు చేస్తే తప్పు కాదు.. తాము చేస్తే తప్పా? అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. 'మూసీ ప్రక్షాళన కోసం రంలో ట్రీట్ మెంట్ ప్లాంట్‌లకి కేంద్రం నిధులు ఇస్తుంది. రాష్ట్రం అడిగిన రుణాలను ఇతర సంస్థల ద్వారా ఇప్పించే ప్రయత్నం చేస్తోంది. మూసీ ప్రక్షాళన చేయండి. మూసీ డెవలప్‌మెంట్ చేయండి. కానీ పేదల ఇళ్లను కూల్చొద్దు. డీలిమిటేషన్ పై రేవంత్ రెడ్డి అభ్యంతరాలు ఎంటి..?, వాళ్ళకి ఎం కావాలో పార్లమెంట్ లో వాళ్ళ ఎంపీలను మాట్లాడమనండి. చారిత్రాత్మక మహిళా రిజర్వేషన్లను అమలు చేయబోతున్నాం. నియోజకవర్గాల పునర్విభజన చేయకుండా మహిళా రిజర్వేషన్లు అమలు చేయలేం. ఏది పెట్టిన కావాలని వ్యతిరేకిస్తున్నారు. కాంగ్రెస్ కోడి గుడ్డు మీద ఈకలు పీకాలని చూస్తుంది. ప్రజలు, అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని డీలిమిటేషన్ జరుగుతుంది. ఆర్ఎస్ఎస్‌పై మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదు' అని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. పనిచేయాలని రాష్ట్ర చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ .సవిత స్పష్టం చేశారు. చేనేతల్లో ఉచిత విద్యుత్ పథకంపై అవగాహన కల్పించడానికి గ్రామ స్థాయిల్లో చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ నెల 15వ తేదీలోగా లబ్దిదారుల నుంచి దరఖాస్తుల స్వీకరణకు గడువుగా పేర్కొన్నారు. విజయవాడలోని ఓ హోటల్ లో విద్యుత్, చేనేత, జౌళి శాఖాధికారుల సమన్వయ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, ఎన్నికల ముందు నిర్వహించిన యువగళం పాదయాత్రలో మంత్రి నారా లోకేశ్ చేనేతల కష్టాలను స్వయంగా చూశారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడికి సైతం చేనేత కష్టాలపై స్పష్టమైన అవగాహన ఉందన్నారు . అందుకే, అధికారంలోకి కూటమి వస్తే ఉచిత విద్యుత్ ఇస్తామని ఆనాడు సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ ఎన్నికల హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకాన్ని రూ.150 కోట్ల వ్యయంతో ఈ నెల ఒకటో తేదీ నుంచి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారన్నారు.

## పోప్ లియోకు క్రైమ్స్ అంటే చాలా ఇష్టం!

ట్రంప్ తాజాగా క్యాథలిక్ పోప్ లియో ను టార్గెట్ చేసుకున్నారు. పోప్‌పై తన ఆగ్రహాన్ని వెళ్లగక్కుతూ, నేరాలకు వ్యతిరేకమైన విషయంలో ఆయన చాలా వీక్ అని విమర్శించారు. ఆయనకు నేరాలంటే చాలా ఇష్టమని, అందుకు ఇరాన్ అణ్వాయుధ ప్రక్రియను వ్యతిరేకించడం లేదంటూ మండిపడ్డారు. పోప్ లియో నేరాల విషయంలోనే కాకుండా, విదేశాంగ విధానం పరంగా కూడా చాలా బలహీనంగా ఉన్నారని ట్రంప్ చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి.ట్రంప్ పరిపాలన పట్ల భయం గురించి పోప్ మాట్లాడుతున్నారు. కానీ కోవిడ్ సమయంలో క్యాథలిక్ చర్చిలు, క్రైస్తవ సంస్థలు అనుభవించిన భయం గురించి పోప్ లియో ప్రస్తావించడం లేదని ట్రంప్ అన్నారు. చర్చిల్లో ప్రార్థనలు నిర్వహించినందుకు, బయట 10-20 అడుగుల దూరం పాటించినప్పటికీ పాస్టర్లు, మంత్రులు, ఇతరులను అరెస్టు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ట్రంప్ గుర్తు చేశారు.'నాకు పోప్ లియో) సోదరుడు అంటే చాలా ఇష్టం. ఎందుకంటే లూయిస్ పూర్తిగా మద్దతుదారుడు. లూయిస్‌కు విషయాలు బాగా అర్థమవుతాయి. కానీ లియోకు ముఖ్యమైన విషయాలు సైతం అర్థం కావు. ఇరాన్ వద్ద అణు ఆయుధాలు ఉండటాన్ని సమర్థించే పోప్ నాకు అవసరం లేదు. నేరాలంటే ఇష్టపడే వ్యక్తి పోప్‌గా ఉండకూడదు. వెనిజులాపై అమెరికా దాడి చేయడం తప్పని భావించే పోప్ నాకు వద్దు. వెనిజులా భారీ మొత్తంలో డ్రగ్స్‌ను అమెరికా దేశానికి పంపిస్తోంది. వెనిజులా అక్కడి ఖైదీలను, హంతకులను, డ్రగ్ డీలర్లను అమెరికాలోకి పంపిస్తోందని' ట్రంప్ పేర్కొన్నారు.

## 'ఆధునిక కాలపు హిట్లర్' నెతన్యాహు : టర్కీ

ఇరు దేశాల మధ్య పెరుగుతున్న మాటల యుద్ధంపై టర్కీ విదేశాంగ మంత్రిత్వ శాఖ తీవ్రంగా స్పందించింది.మధ్యప్రాచ్యంలో ఇజ్రాయిల్ సైనిక చర్యలను, పాలస్తీనా సమస్యపై దాని వైఖరిని ఎర్డోగాన్ తీవ్రంగా విమర్శిస్తున్నారు. దీనికి వ్యతిరేకంగా ఇజ్రాయిల్ ప్రభుత్వం ముందుకు రావడంతో ఈ వివాదం మరింత తీవ్రమైంది. ఎర్డోగాన్‌పై ఇజ్రాయిల్ చేసిన విమర్శలకు ప్రతిస్పందనగా, టర్కీ విదేశాంగ మంత్రిత్వ శాఖ నెతన్యాహును నాజీ నియంత హిట్లర్‌తో పోల్చింది. గాజా మరియు మధ్యప్రాచ్యంలో జరిగిన మారణకాండలకు నెతన్యాహు సమాధానం చెప్పాల్సి ఉంటుందని కూడా టర్కీ ఒక ప్రకటనలో పేర్కొంది.ఎర్డోగాన్ వ్యాఖ్యలు ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నాయని, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఇజ్రాయిల్ విమర్శించింది. ఈ ప్రాంతంలో శాంతి ప్రయత్నాలను టర్కీ దెబ్బతీస్తోందని ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఆరోపించింది.ఒకప్పుడు సన్నిహిత రక్షణ, ఆర్థిక సంబంధాలను కలిగి ఉన్న టర్కీ - ఇజ్రాయిల్ మధ్య సంబంధాలు ఇటీవలి కాలంలో తీవ్రంగా దిగజారాయి. పాలస్తీనా సమస్యపై ఎర్డోగాన్ తీసుకున్న కఠిన వైఖరి మధ్యప్రాచ్య దేశాలలో టర్కీకి పలుకుబడిని పెంచినప్పటికీ, అది ఇజ్రాయెల్‌తో దౌత్య సంబంధాలను పూర్తిగా దెబ్బతీసింది. ఈ మాటల యుద్ధం రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలను మరింత పెంచుతూ, మధ్యప్రాచ్య రాజకీయాలను మరింత సంక్లిష్టతరం చేస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ఆర్టీసీని విలీనం చేయాలి

ప్రధాన డిమాండ్లలతో ఆర్టీసీ కార్మికులు సమ్మెకు వెళ్లకుండా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కోరారు. ఏప్రిల్ 13వ తేదీన లేబర్ కమిషన్ వద్ద జరిగే సమావేశానికి ఆర్టీసీ యాజమాన్యం హాజరై సమ్మె నివారణకు చర్చలు జరిపి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డికి సాంబశివరావు ఆదివారం లేఖ రాశారు.'ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారం కాకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులకు గురైతున్నారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. పలు దఫాలుగా చర్చలు జరిపినా వారి సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు. దీంతో కార్మికులు నిరవధిక సమ్మెకు వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం, రెండు వేతన సవరణల అమలు, ట్రేడ్ యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేసి గుర్తింపు సంఘ ఎన్నికల నిర్వహణ, ఆర్టీసీ కార్మికులకు ఉద్యోగ భద్రత, ప్రయాణీకుల సౌకర్యం కోసం కొత్త బస్సులు కొనుగోలు చేసి సంస్థను విస్తరిస్తామన్నారు. కానీ అలాంటి హామీలు ఏవీ అమలు కాకపోవడంతో ఆర్టీసీ కార్మికులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఆర్టీసీలో కొత్తగా ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో అద్దె వాహనాలను తీసుకొస్తున్నారు. ఈ బస్సుల్లో పనిచేస్తున్న డ్రైవర్స్ ఆర్టీసీకి సంబంధం లేదు. ఈ బస్సుల మీద ప్రభుత్వ ఇస్తున్న సబ్సిడీ ప్రైవేట్ వ్యక్తులకే చెందుతున్నాయి. ఎలక్ట్రిక్ బస్సులు ప్రభుత్వం తీసుకుని ఆర్టీసీకి ఇవ్వడం వలన ఆదాయం కూడా సంస్థకు చెందుతున్నది. ఆర్టీసీలో ప్రైవేట్ గుత్తాధిపత్యం కూడా తగ్గుతుంది' అని ఆయన తెలిపారు.'గత 11 ఏళ్లుగా ఆర్టీసీలో నియామకాలు లేకపోవడంతో ఉద్యోగులపై పని భారం పడుతున్నది. దీంతో కార్మికులు తీవ్ర అనారోగ్యాలుకు గురైతున్నారు. పీఎఫ్‌కు సంబంధించి ఉద్యోగస్థుల నుండి రికవరి చేసిన సుమారు రూ.1200 కోట్లను యాజమాన్యం రీజనల్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్‌కు పంపకపోవడం వలన చాలా మంది ఉద్యోగులకు హయ్యర్ పెన్షన్లు గత 5 సంవత్సరాలుగా విడుదల కాలేదు. కార్మికులు అనేక సమస్యలు సమ్మె నోటీసులో యాజమాన్యానికి ఇవ్వడం జరిగింది. ఏప్రిల్ 9వ తేదీన లేబర్ కమిషన్ వద్ద జరిగిన సమావేశానికి ఆర్టీసీ యాజమాన్యం గైర్హాజరు కావడంతో తిరిగి 13వ తేదీకి సమావేశాన్ని వాయిదా వేశారు. ఈ సమావేశంలో సమస్యలు పరిష్కరించకపోతే కార్మికులు సమ్మెకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారు. కావున ఆర్టీసీ కార్మికులు సమ్మెకు వెళ్ళకుండా చర్చలు జరిపి వారి డిమాండ్ సాధనకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలి' అని సీఎంకు రాసిన లేఖలో సాంబశివరావు కోరారు.

## లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన రాజ్యాంగంపై దాడి

పునర్విభజన ప్రక్రియను కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ 'రాజ్యాంగంపై దాడి' గా అభివర్ణించారు. అదేవిధంగా 'నారీ శక్తి వందన్ అధినియమ్' కు సవరణను ప్రవేశపెట్టిన సమయంపై కేంద్రాన్ని ఆమె ప్రశ్నించారు. సోమవారం ఓ జాతీయ పత్రికలో ప్రచురితమైన వ్యాసంలో ఆమె కేంద్రంపై తీవ్ర విమర్శలు చేశారు. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని ప్రతిపక్షాలు కోరినా కేంద్రం తిరస్కరించిందని ఆరోపించారు. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'ఆధిపత్య ధోరణికి నిదర్శనమని ఆమె పేర్కొన్నారు.లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో మహిళలకు 33 శాతం సీట్లు రిజర్వ్ చేయడాన్ని ఆలోచనను తాము వ్యతిరేకించడం లేదని, 2027 జనాభా లెక్కలకు ముందే జరిగే నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను మాత్రమే వ్యతిరేకిస్తున్నామని సోనియాగాంధీ స్పష్టంచేశారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ 'దోచుకో-దాచుకో' పథకం నడిపిస్తోంది

మంత్రులు, ఎమ్మెల్యేల వరకు అందరూ అవినీతి, దోపిడీకి పాల్పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో క్యాతనపల్లి మున్సిపాలిటీ ఎన్నికైన బీఆర్ఎస్ కౌన్సిలర్లను అభినందించిన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి అంతటి భారీ అవినీతిపరుడైన ముఖ్యమంత్రి దేశంలోనే మరొకరు లేరని ఘాటుగా విమర్శించారు.కాంగ్రెస్, బీజేపీలు తోడుదొంగల్లా మారి ఒకరినొకరు కాపాడుకుంటున్నాయని కేటీఆర్ ఆరోపించారు. "సింగరేణిలో వేల కోట్ల రూపాయల దోపిడీ జరుగుతున్నా, 49 శాతం వాటా ఉన్న కేంద్ర ప్రభుత్వం ఉలుకూపలుకూ లేకుండా మౌనంగా ఉంది. దీనిపై సీబీఐ విచారణ జరపాలని కోరినా పట్టించుకోవడం లేదు. ప్రధాని మోదీ తెలంగాణకు వచ్చి 'ఆర్‌ఆర్ ట్యాక్స్' వసూలు చేస్తున్నారని విమర్శించారు. హోంమంత్రి అమిత్ షా తెలంగాణ కాంగ్రెస్ ఏటీఎంగా మారిందని ఆరోపించారు. కానీ, ఇప్పటివరకు ఆ ఆరోపణలపై ఎందుకు విచారణకు ఆదేశించలేదు? దీన్నిబట్టి కాంగ్రెస్, బీజేపీలు చీకటి దోస్తులని, ఒకరి అవినీతిని మరొకరు కాపాడుకుంటున్నారని స్పష్టమవుతోంది," అని కేటీఆర్ విమర్శించారు.సింగరేణిలో ముఖ్యమంత్రి బావమరిది సృజన్ రెడ్డి అరాచకాలకు పాల్పడుతున్నారని, 'సైట్ విజిటేషన్ సర్టిఫికెట్' అనే కొత్త విధానంతో కాంట్రాక్టర్లను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఆరోపించారు. వేల కోట్ల కుంభకోణంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, స్వయానా సింగరేణి మంత్రి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన వారసత్వ ఉద్యోగాలపై విచారణ జరిపిస్తామని బెదిరించడం కాదని, సృజన్ రెడ్డి అవినీతిపై విచారణ జరిపించే దమ్ము ప్రభుత్వానికి ఉందా అని సవాల్ విసిరారు. సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా, అవినీతిని ఆపకపోతే ప్రతి బొగ్గు గనిపైనా అగ్గిపుట్టిస్తామని హెచ్చరించారు.క్యాతనపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ 14 స్థానాలు గెలిచినా, మంత్రి వివేక్ ఓటమిని తట్టుకోలేక కౌన్సిలర్లను వేధించారని కేటీఆర్ మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను అక్రమంగా అరెస్ట్ చేసి జైల్లో పెట్టారని, పోలీసులతో భయానక వాతావరణం సృష్టించారని ఆరోపించారు. ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా లొంగని తమ పార్టీ కౌన్సిలర్లను అభినందించారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, కేసీఆర్ చెప్పినట్లుగానే కాంగ్రెస్ పార్టీ అభయహస్తం పేరుతో తెలంగాణపై భస్మాసుర హస్తం పెట్టిందని కేటీఆర్ అన్నారు. సింగరేణి కార్మికుల పక్షాన బీఆర్ఎస్ పోరాడుతుందని, రానున్న యూనియన్ ఎన్నికల్లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘాన్ని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.'కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కటే స్కీం దోచుకో దాచుకో నడుస్తోంది.. ముఖ్యమంత్రి సకుటుంబ సపరివార సమేతంగా దోచుకుంటున్నారు'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. మంచిర్యాల పార్టీ కార్యాలయంలో కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు.

## కేటీఆర్ పాదయాత్రను స్వాగతిస్తాం..
## వచ్చే ఎన్నికల్లో మాకు పోటీయే లేదు

మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా పాదయాత్రలు చేపట్టవచ్చని చెప్పారు. రాజకీయాల్లో ప్రతి కార్యక్రమానికి తమ మద్దతు ఉంటుందని, అయితే ప్రజల మద్దతు మాత్రం కాంగ్రెస్‌కే ఉందని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సరైన పోటీదారులే లేరని, బీఆర్ఎస్ మళ్ళీ అధికారంలోకి వచ్చే అవకాశం లేదని ఆయన జోస్యం చెప్పారు.బీఆర్ఎస్ పేరు మార్చినా లేదా బీజేపీతో కలిసి పోటీ చేసినా కాంగ్రెస్ జైత్రయాత్రను అడ్డుకోలేరని మహేశ్ గౌడ్ వ్యాఖ్యానించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం విధ్వంసానికి గురైందని, ముఖ్యంగా సింగరేణిలో జరిగిన అక్రమ ఒప్పందాలు, అవినీతిని కార్మికులు ఎన్నటికీ మర్చిపోరని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో పునరుజ్జీవం పొందే శక్తి లేదని ఆయన ఎద్దేవా చేశారు. కల్వకుంట్ల కవితకు ఫండింగ్ చేయాల్సిన అవసరం తమకు లేదని చెబుతూ, ప్రతిపక్షాల ఆరోపణలను కొట్టిపారేశారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై స్పందిస్తూ, ప్రతి నెలా ప్రభుత్వం సుమారు రూ. 7 వేల కోట్ల అప్పులను చెల్లిస్తోందని మహేశ్ గౌడ్ వెల్లడించారు. ఈ క్రమంలో కొన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ప్రజా సంక్షేమ పథకాలను ఆపకుండా అమలు చేస్తున్నామని తెలిపారు. అప్పుల భారం ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తుందని టీపీసీసీ చీఫ్ స్పష్టం చేశారు.

## సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపించిన శిల్ప



ఖమ్మం, నేటి శుభోదయ ::: సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చుని నిరూపించిన శిల్ప జీవితం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారుతోంది. 8 సంవత్సరాలు గా చదువు కు దూరమై తన ఇద్దరు చిన్నారులతో జీవన పోరాటం సాగిస్తూ ఎలాగైనా మళ్ళీ చదువుకుని తన తలరాతను మార్చుకోవాలనుకుంది. అదే సంకల్పం తో ఇంటర్ ఎం పిహెచ్ డబ్లూ ఇంగ్లీష్ మీడియం మొదటి సంవత్సరంలో చేరి 500 మార్కులకు గాను 422 మార్కులు సాధించింది. నిజంగా సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపించింది శిల్ప. కొణిజర్ల మండలం అన్నవరం గ్రామానికి చెందిన శిల్ప ఒక గొప్ప ఆశయంతో తన చదువు ను కొనసాగిస్తూ భవిష్యత్ లో ఉన్నత చదువులు చదువుతానని ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా గ్రామస్తులు శిల్ప ను ప్రత్యేకంగా అభినందించారు.

## అలంపల్లి దర్గా ముందర 22వ వార్డులో మూడో బోరు
## కౌన్సిలర్ లంక లక్ష్మీకాంత్ రెడ్డి స్వంత ఖర్చుతో ఏర్పాటు






వికారాబాద్ 13 ఏప్రిల్ నేటి శుభోదయ: వికారాబాద్ అలంపల్లి దర్గా ముందున్న చేనే గల్లీలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా 22వ వార్డు కౌన్సిలర్ లంక లక్ష్మీకాంత్ రెడ్డి మరోసారి ముందడుగు వేశారు. ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, తన స్వంత ఖర్చుతో మూడవ బోరు త్రవ్వించి నీటి సౌకర్యాన్ని కల్పించారు. ఈ ప్రాంతంలో కొంతకాలంగా తాగునీటి కొరత తీవ్రంగా ఉండటంతో స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించిన కౌన్సిలర్, వెంటనే చర్యలు తీసుకుని బోరు పనులను పూర్తి చేయించారు. బోరు ద్వారా సమృద్ధిగా నీరు లభించడం పట్ల కాలనీ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లంక లక్ష్మీకాంత్ రెడ్డి తో పాటు ఆనంద్ కుమార్, సయ్యద్ సల్మాన్, కరీం, ఆఫీస్ సిబ్బంది మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు. స్థానికులు కౌన్సిలర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ అభినందనలు తెలియజేశారు.

## దోస్త్ 2026 నోటిఫికేషన్ విడుదల

ఖమ్మం, నేటి శుభోదయ ::: జూన్ లో ప్రారంభం కానున్న 2026-27 వార్షిక విద్యా సంవత్సరానికి డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాల ప్రక్రియ లో భాగమైన డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ "దోస్త్ 2026 నోటిఫికేషన్ విడుదలైనదని ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈనెల 15నుంచి మే 7వరకు తొలి విడత లో సీట్ల భర్తీ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. వెబ్ ఆప్షన్స్ ఏప్రిల్ 30నుంచి,మే 8వరకు ఉంటుందని వెల్లడించారు. ఇతర వివరాలకు తమ కళాశాల దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ లో కోఆర్డినేటర్ ఎం.డి సలీం పాషా ను, టెక్నికల్ అసిస్టెంట్ యాలాద్రిని సంప్రదించాలని సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రూప్ ఖాన్‌పేట్ 5వ వార్డులో
## అండర్ డ్రైనేజ్ పనులకు శ్రీకారం



వికారాబాద్ 13ఏప్రిల్ నేటి శుభోదయ :వికారాబాద్ జిల్లా పరిగి మండలం రూప్ ఖాన్‌పేట్ గ్రామ పంచాయతీ పరిధిలోని 5వ వార్డులో అండర్ డ్రైనేజ్ నిర్మాణ పనులు ఘనంగా ప్రారంభమయ్యాయి. వార్డు ప్రజల కోరిక మేరకు గ్రామ సర్పంచ్ గాలి గూడెం అంజిలమ్మ రామచందర్ ఆధ్వర్యంలో ఈ పనులకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ సంతోష్, వార్డు సభ్యుడు బి. సాయి గణేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డు సభ్యుడు బి. సాయి గణేష్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా సర్పంచ్ తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయమని తెలిపారు. అండర్ డ్రైనేజ్ నిర్మాణంతో వార్డులో శుభ్రత, పారిశుద్ధ్యం మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సర్పంచ్‌కు ధన్యవాదాలు తెలియజేస్తూ, పరిగి కింద వచ్చే మండలాలలోనే రూప్ ఖాన్ పేట్ గ్రామ పంచాయతీ 5వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు కూడా ఈ పనులు ప్రారంభమైనందుకు హర్షం వ్యక్తం చేస్తూ, త్వరితగతిన పనులు పూర్తి చేసి ఉపయోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.


## కౌన్సిలర్ దండి రంగారావుకు ఘన సన్మానం



ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 28వ డివిజన్ కౌన్సిలర్ దండి రంగారావుని ఖమ్మం జిల్లా జేసీబీ ఓనర్స్, ఆపరేటర్స్ అసోసియేషన్ సభ్యులు సోమవారం ఘనంగా ఆయన నివాసం వద్ద సన్మానించారు. ఈ సందర్భంగా పూల మాలలు వేసి శాలువతో సత్కరించారు. అనంతరం కౌన్సిలర్ దండి రంగారావు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అసోసియేషన్ కు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జేసీబీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంపటి స్వామి, జిల్లా, వరంగల్ క్రాస్ రోడ్ సమితి సభ్యులు పుణ్యకోటి, వెంపటి వెంకటేశ్వర్లు, ధనియాల సుధాకర్, వెంపటి పృథ్వి, కత్తి రాము, శ్రీశైలం బీరయ్య సుమన్, జేసీబీ ఆపరేటర్ సభ్యులు మహేందర్, సాయి, వినయ్, సంపత్, మహేష్, వెంకటేష్, నాగరాజు, మున్సిపాలిటీ సిపిఐ నాయకులు వెంపటి సురేందర్, వెన్నం భాస్కర్, వెంపటి శీను, వెంపటి రాము, వెంపటి వీరయ్య, మిరియాల నరుణ్ తేజ్, బుద్ధి రాధాకృష్ణ, బూరెల రాము, చింతల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## మునిగడప శ్రీ ముడుపుల
## ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న రాగుల రాజు

### ఘనంగా శ్రీ ముడుపుల ఎల్లమ్మ 10వ వార్షికోత్సవ వేడుకలు



గజ్వేల్ నియోజకవర్గం, 13 ఏప్రిల్ 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం మునిగడప గ్రామంలో ఆదివారం శ్రీ ముడుపుల ఎల్లమ్మ తల్లీ 10వ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ ఉపాసకులు నర్సింలు స్వామి, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ పోరాట సమితి ఉపాధ్యక్షుడు రాగుల రాజు లు మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి దయతో రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

అమ్మవారి ఆలయం వార్షికోత్సవ వేడుకలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ, గత నాలుగు రోజులుగా ఆలయ వేడుకలు కన్నుల పండుగగా భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని, అమ్మవారి కృప అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంగం ఉపాధ్యక్షుడు రొయ్యల కరుణాకర్, బిఎన్ఆర్ కె జిల్లా అధ్యక్షుడు నర్రా భిక్షపతి, భక్తులు, సభ్యులు, పురోహితులు దాతలు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సహకారంతో ముందుకు వచ్చిన గౌతమి విజయగాథ

### తల్లిదండ్రుల సపోర్ట్ లేకుండానే ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన చేబ్రోలు గౌతమి మిత్రుడు కుమార్తె గౌతమికి ఆర్థిక సహాయం అందించిన మాజీ జడ్పిటిసి బానోతు కొండ

బోనకల్ :: తల్లిదండ్రుల సపోర్ట్ లేకుండానే ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన చేబ్రోలు గౌతమి కష్టసాధ్య పరిస్థితుల్లోనూ పట్టుదలతో ముందుకు సాగితే విజయాన్ని అందుకోవచ్చని చేబ్రోలు గౌతమి నిరూపించింది. బోనకల్ మండల పరిధిలోని రామితుల గ్రామానికి చెందిన చేబ్రోలు గౌతమి తల్లిదండ్రులు ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న సమయంలో అకాల మరణం చెందారు. అప్పటినుండి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ గౌతమి పిన్ని, బాబాయి మరియు నాయనమ్మ తాతయ్యలా సంరక్షణలో ఉంటూ తన తండ్రి సైదులు మిత్రుల సహకారంతో ఇంటర్మీడియట్ పరీక్షల్లో




985 అత్యధిక మార్కులు సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచింది.



ఆర్థిక, వ్యక్తిగత సమస్యలను ఎదుర్కొంటూ చదువును కొనసాగించడం గౌతమికి సవాలుగా మారినా, తన లక్ష్యంపై నమ్మకంతో కష్టపడి చదివింది. గురువుల మార్గదర్శకం, స్వయంకృషితో ఆమె ఈ విజయాన్ని అందుకుంది.

#### ఆర్థిక సహకారంతో ముందుకు వచ్చిన గౌతమి విజయగాథ

బోనకల్ మాజీ జడ్పిటిసి బానోత్ కొండ ఆర్థిక సహకారంతో చేబ్రోలు గౌతమి తన విద్యను కొనసాగిస్తూ కష్టపడి చదివి ఇంటర్మీడియట్‌లో 985 అత్యుత్తమ మార్కులు సాధించింది. అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ కూడా విద్యపై దృష్టి కోల్పోకుండా, తన లక్ష్యాన్ని సాధించడంలో గౌతమి చూపిన పట్టుదల అందరికీ ఆదర్శంగా నిలిచిందనీ మాజీ జెడ్పిటిసి బానోతు కొండ అన్నారు. దనా మిత్రుడైన చేబ్రోలు సైదులు భార్య భర్తలు ఇద్దరు అకాల మరణం చెందడంతో వారి కుమార్తె గౌతమించి అండగా నిలిచామని పేర్కొన్నారు. ఆర్థిక సమస్యలు అడ్డంకిగా మారిన సందర్భంలో తన మిత్రబృందం ద్వారా అందించిన ఆర్థిక సహాయం గౌతమికి బలంగా మారిందనీ, ఈ సహకారంతో ఆమె తన చదువును నిరంతరంగా కొనసాగించి మంచి ఫలితాన్ని సాధించిందన్నారు. ఈ సందర్భంగా స్థానికులు, ఉపాధ్యాయులు గౌతమిని అభినందిస్తూ, ఆమె భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. అలాగే విద్యార్థులకు సహాయం చేయడంలో బానోత్ కొండ చూపుతున్న సహృదయతను కూడా ప్రశంసించారు.



## ఖమ్మంలో మెడికల్ మాఫియా-రోగం ఒకటి, చికిత్స మరోకటి

### - డబ్బుల దందా పైనే కార్పొరేట్ ఆసుపత్రుల ప్రధాన దృష్టి

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో కార్పొరేట్ వైద్య వ్యవస్థపై తీవ్ర వివాదం నెలకొంది. రోగుల ప్రాణాల కంటే డబ్బులకే అధిక ప్రాధాన్యత ఇస్తూ కొందరు ఆసుపత్రుల నిర్వాహకులు, మేనేజ్మెంట్, యాజమాన్యం 'మెడికల్ మాఫియా'గా మారిపోయాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చిన్న చిన్న జబ్బులను కూడా ప్రాణాంతకంగా చూపిస్తూ అవసరం లేని పరీక్షలు, స్కాన్లు, చికిత్సలు చేపించి రోగుల నుండి వేల నుంచి లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. రోగం ఒకటైతే చికిత్స మరోలా చేస్తున్నారనే ఆరోపణలను బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గంటలో తగ్గే వ్యాధులకు కూడా ఐసీయూలో 24 గంటలపాటు ఉంచి భారీ బిల్లులు వేస్తున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. కొంతమంది రోగులు డిశ్చార్జ్ కావాలని అడిగితే ఇంకా ప్రమాదం ఉందంటూ భయపెడుతున్నారు అని ఆరోపిస్తున్నారు. డాక్టర్లను ప్రశ్నించాలన్నా రోగులు భయపడే పరిస్థితి నెలకొంది. వైద్యులు చెప్పినదే తుది నిర్ణయం అన్న భావన కల్పించి, రోగులను మౌనంగా బిల్లులు చెల్లించేలా ఒత్తిడి తెస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. కొన్ని చోట్ల రోగి పరిస్థితి గురించి పూర్తి సమాచారం కూడా ఇవ్వకుండా చికిత్స కొనసాగిస్తున్నట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ఇంకా, ఆర్ఎంపీ వైద్యులకు భారీ కమిషన్లు ఇచ్చి







రోగులను కార్పొరేట్ ఆసుపత్రులకు మళ్లిస్తున్నారని సమాచారం. ఈ కమిషన్ వ్యవస్థ కారణంగా గ్రామీణ ప్రాంతాల పేద ప్రజలు ఎక్కువగా ఈ వలలో పడుతున్నారని అంటున్నారు. ఒకసారి ఆసుపత్రిలో అడ్మిట్ అయితే పరీక్షల పేరిట బిల్లులు పెరుగుతూనే ఉండటంతో కుటుంబాలు అప్పుల పాలవు తున్నాయి. ఆసుపత్రుల అనుమతులు ఒకచోట, నిర్వహణ మరోచోట జరుగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిబంధనలు పాటించకుండా ఐసీయూ, ల్యాబ్‌లు, స్కానింగ్ సెంటర్లు నిర్వహిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ వైద్యాధికారుల పర్యవేక్షణ ఉందా లేదా అన్న అనుమానాలు ప్రజల్లో నెలకొన్నాయి. యాజమాన్యం చెప్పినట్టు డాక్టర్లు పనిచేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, జీతాలకు పనిచేస్తున్న వైద్యులు కూడా ఒత్తిడిలోనే నిర్ణయాలు తీసుకుంటున్నారని వాదనలు ఉన్నాయి. రోగుల మధ్య, యాజమాన్యాల మధ్య డాక్టర్లు నలిగి పోతున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పెట్టుబడులను త్వరగా రాబట్టుకోవాలనే లక్ష్యంతో ఆసుపత్రి యజమానులు రోగులపై ఆర్థిక భారం మోపుతున్నారని ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. కోట్ల రూపాయలతో ఆసుపత్రులు నిర్మించిన యాజమాన్యాలు "ఎలాగైనా పెట్టుబడి తిరిగి రావాలి" అన్న దృష్టితో వైద్యాన్ని వ్యాపారంగా మలిచాయని విమర్శలు ఉన్నాయి. ఇక మరోవైపు, రోగుల నుండి భారీగా డబ్బులు వసూలు చేస్తున్నప్పటికీ నర్సులు, సిబ్బందికి మాత్రం తగిన జీతాలు ఇవ్వడం లేదని సమాచారం. ఎక్కువ పని తక్కువ జీతాలతో సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని తెలుస్తోంది. దీనివల్ల సేవల నాణ్యతపై కూడా ప్రభావం పడుతోందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కార్పొరేట్ ఆసుపత్రులపై కఠిన నియంత్రణలు అమలు చేయాలని, తరచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. అక్రమాలకు పాల్పడుతున్న ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకుని, సామాన్యులకు అందుబాటు ధరల్లో నాణ్యమైన వైద్యం అందేలా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఇది ఇలా ఉండగా ఇటీవల ఆసుపత్రుల యాజమాన్యాలు డబ్బు వ్యామోహం తో విచ్చల విడిగా సంపాదించి ఇటీవల కాలంలో పదుల సంఖ్యలో పలువురు స్వంత భవనాలను రూ 10 నుంచి రూ 20 కోట్ల మేర వెచ్చించి బహుశా అంతస్తులతో నిర్మాణానికి పూనుకున్నారు. ఈ విషయం ఇప్పుడు హాట్ టాపిక్ గా చర్చించు కోవడం కొసమెరుపు. ఇప్పటికైనా సంబంధిత వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## కొడకండ్ల గ్రామంలో 'ఇందిరమ్మ ఇండ్ల' గృహ ప్రవేశంలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి



గజ్వేల్, ఏప్రిల్ 13 2026 : నేటి శుభోదయ సిద్దిపేట జిల్లా : గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమం సోమవారం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ (డీసీసీ) అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి హాజరై, లబ్ధిదారులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి గృహ ప్రవేశం చేయించారు. ఈ సందర్భంగా ఆంక్షరెడ్డి మాట్లాడుతూ పేదల సొంతింటి కల సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తలు చొరవ చూపాలని కోరారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే పేదల రాజ్యమని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయిని యాదగిరి, స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గీతాంజలి విద్యార్థులకు అకడమిక్ ఎక్సలెన్స్ అవార్డులు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల శ్రీనివాస్ నగర్ లోని గీతాంజలి పాఠశాల విద్యార్థులు అకడమిక్ ఎక్సలెంట్ అవార్డులను సాధించారు. ఆల్ ఇండియా మైచాంప్స్ టాలెంట్ టెస్ట్ లో నిహాస్ సాయి ఆల్ ఇండియా 3వ ర్యాంకు సాధించాడు. సుచిరిండియా ఫౌండేషన్ వారు రాష్ట్రస్థాయిలో నిర్వహించిన సి.వి.రామన్ స్టేట్ లెవెల్ టాలెంట్ టెస్ట్ లో రాష్ట్రస్థాయి 2వ ర్యాంకును ఎం నైనిష, వి నిహాస్ సాయి, పి నవదీప్ లు రాష్ట్రస్థాయి 4వ ర్యాంకును వై కార్తికేయ రాష్ట్రస్థాయి 5వ ర్యాంకు సాధించారు. అలాగే మెంటార్స్ ఐ.ఐ.టి అకాడమీ వారు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి మెడల్స్, ప్రశంసా పత్రాలు స్వీకరించారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులకు పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు. అలాగే పాఠశాల స్థాయిలో వివిధ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ టివి అప్పారావు, డైరెక్టర్లు టి పద్మ, టి అరుణ్ లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


## స్వీయ క్రమశిక్షణతో రోడ్డు ప్రమాదాలను
## రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు

### - ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి :ఎస్పీ రోహిత్ రాజు
### - పాల్వంచ పోలీసుల ఆధ్వర్యంలో ఎం సిబిటి, ఐటిఐ కళాశాల విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఆరీవ్




కొత్తగూడెం, నేటి శుభోదయ ::: రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి,ప్రజలలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆరీవ్ -అలీవ్ -2026 కార్యక్రమంలో భాగంగా సోమవారం పాల్వంచ పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో ఎం సి బి టి,ఐటిఐ కళాశాల నందు ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరు రోజుల పాటు రోడ్డు ప్రమాదాలను నియంత్రిండానికి ఏర్పాటు చేసిన ఆరీవ్ -అలీవ్ కాంపీగన్ -2026లో భాగంగా సోమవారం విద్యార్థిని,విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణ పోలీసులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో విద్యార్దినీ, విద్యార్థులు పాల్గొన్నారు. సుమారుగా 300 మంది విద్యార్థిని,విద్యార్థులు హాజరయ్యారు. ఎస్పీతో పాటు కొత్తగూడెం మున్సిపల్ కమీషనర్ సుజాత,ఆర్టీఓ వెంకటరమణ,స్థానిక కార్పొరేటర్ నూకల సరిత,మెడికల్ ఆఫీసర్ రామ్ ప్రసాద్, ఎన్ హెచ్ ఏఐ జేఈఈ మొహమ్మద్ అలీ,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,పాల్వంచ సీఐ సతీష్,ఎస్సైలు నాగరాజు,జీవన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం,సీటు బెల్ట్ ప్రాధాన్యత,డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి విద్యార్థులకు వివరించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే రోడ్డు ప్రమాదాలను నియంత్రిచ్చవచ్చని అన్నారు. రోడ్డుపై విధులలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నా,లేకపోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ,నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించే విధంగా సివిక్ సెన్స్ ను కలిగి ఉండాలని కోరారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు,ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్,రాంగ్ రూట్,సిగ్నల్ జంపింగ్,ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల గురించి వివరించారు. విద్యార్థి దశలో ప్రతి ఒక్కరూ తమ తల్లీదండ్రుల ఆశయాలకు తగ్గట్టుగా నడుచుకుంటూ మంచిగా చదువుకుని క్రమశిక్షణతో ఉన్నతస్థాయికి ఎదగాలని అకాక్షించారు.






అనంతరం రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేశారు.

# మునిగడప లో

## శ్రీ ముదుపుల ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలు

వైభవంగా శ్రీ ముదుపుల ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం



గజ్వేల్, నియోజకవర్గం 13 ఏప్రిల్ 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా జగదేవ్ పూర్ మండలం మునిగడప గ్రామంలో శ్రీ ముదుపుల ఎల్లమ్మ 10వ ఆలయ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఎల్లమ్మ తల్లి కల్యాణం, కన్నుల పండుగగా నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు, అమ్మవారి ఉపాసకులు దొమ్మట సునీత - నర్సింలు స్వామితో పాటు నిర్వాహకులు, భక్తులు మాట్లాడుతూ శ్రీ ముదుపుల ఎల్లమ్మ కరుణాకటాక్షాలతో అందరూ బాగుండాలని కోరుకుంటూ, ఆలయ వార్షికోత్సవ వేడుకలకు సహకరించిన ప్రతి ఒక్కరికి స్వామివారి కృప ఉంటుందని అన్నారు, అమ్మ వారి కల్యాణం, భారీ భక్త జనసంద్రంలో అంగరంగ వైభవంగా నిర్వహణ జరిగిందని తెలిపారు. మూడురోజుల పాటు నిర్వహించిన వేడుకల్లో అమ్మవారి ఉపాసకులు నర్సింలు స్వామి ఆధ్వర్యంలో ప్రతిరోజు అన్న ప్రసాద వితారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, పాలకవర్గ సభ్యులు, మునిగడప గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయం వద్ద సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం - డీసీసీ అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి



గజ్వేల్, 13 ఏప్రిల్ 2026 : నేటి శుభోదయ :అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని డిసిసి అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి అన్నారు. సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ 16వ వార్డు అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు , ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, కౌన్సిలర్ నాయిని సత్యలక్ష్మి యాదగిరి మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు, హనుమాన్ స్వామి ఆలయ ప్రాంగణంలో సిసి రోడ్డు నిర్మాణం కోసం భూమి పూజ చేయడం జరిగిందని, అలాగే వార్డులో మౌలిక సదుపాయాల కల్పన కోసం, కృషి చేస్తామని, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని, ఎన్నికల వరకు పార్టీలు అని ఎన్నికల అనంతరం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఏ ఎం సి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, నాచారం దేవస్థానం డైరెక్టర్ జగ్గయ్యగారి శేఖర్, కొమురవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, నాయకులు సిద్ది బిక్షపతి, సుఖేందర్ రెడ్డి, గాడిపల్లి శ్రీనివాస్, మతీన్, జంగం రమేష్ , కొండల్ రెడ్డి, పోచయ్య, నాగరాజు నేత, ప్రేమ్ కుమార్, దూబకుంట లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలకు తక్షణ పరిష్కారం



మేడ్చల్ మల్కాజిగిరి, ఏప్రిల్ 12: ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు జాప్యం లేకుండా పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని మేడ్చల్మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుండి మొత్తం 181 దరఖాస్తులను జెడ్పీ సీఈవో కాంతమ్మతో కలిసి అదనపు కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలు పరిష్కారమవుతాయన్న నమ్మకంతో వ్యయప్రయాసలకోర్చి కార్యాలయాలకు వస్తారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అందిన అర్జీల పరిశీలనలో ఎలాంటి ఆలస్యం జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, తిరస్కరించే దరఖాస్తుల విషయంలో కారణాలను స్పష్టంగా అర్జీదారులకు తెలియజేయాలని సూచించారు. అలాగే స్వీకరించిన అర్జీలపై తీసుకున్న చర్యలను వెంట వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలి

: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నేడు (మంగళవారం) ఉదయం 9-00 గంటలకు

అంబేద్కర్ సెంటర్ లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలల అలంకరణ

- ఉదయం 10-30 గంటలకు శ్రీ భక్త రామదాసు

కళాక్షేత్రంలో జయంతి సభ కార్యక్రమం

ఖమ్మం, నేటి శుభోదయ ::: భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు (మంగళవారం) ఉదయం 9-00 గంటలకు ఖమ్మం అంబేద్కర్ సెంటర్ లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలల అలంకరణ, ఉదయం 10-30 గంటలకు శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించు జయంతి సభ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, ఎస్సీ, బీసీ, ఎస్టీ సంఘ నాయకులు, అన్ని వర్గాల ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# రోడ్డు భద్రతపై గ్రామస్థాయిలో విస్తృత అవగాహన ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యం

## జిల్లా కలెక్టర్ అంకిత్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 13, (నేటి శుభోదయ),ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా నిర్వహిస్తున్న రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ఈ కార్యక్రమాలలో భాగంగా సోమవారం చుంచుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 6 నుండి ప్రారంభమైన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో ప్రతి వారం వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు, హెల్త్ క్యాంపులు నిర్వహించడంతో పాటు డీ-అడిక్షన్ మరియు కౌన్సిలింగ్ సేవలను కూడా అందుబాటు లోకి తీసుకువచ్చామని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీలలో గ్రామ సభలు నిర్వహిస్తూ ప్రజలను ప్రత్యక్షంగా భాగస్వాములుగా చేసుకుంటూ అవగాహన కల్పిస్తున్నామని అన్నారు . రోడ్డు ప్రమాదాల వల్ల ప్రతి రోజు అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తూ, రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరిలో బాధ్యతాయుతమైన ప్రవర్తన అవసరమని అన్నారు . ఈ గ్రామసభల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి ప్రమాదాలను తగ్గించడం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రమాదాలకు కారణమయ్యే బ్లాక్ స్పాట్లను గుర్తించడం, రహదారుల వెంట ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవడం వంటి చర్యలు చేపడుతున్నామని చెప్పారు.

అలాగే ప్రమాదాల సమయంలో అంబులెన్స్ సేవలు సమయానికి అందుబాటులో ఉన్నాయా, సమీప ఆసుపత్రులకు కనెక్టివిటీ ఎలా ఉందనే అంశాలను కూడా ఈ గ్రామసభల ద్వారా సమీక్షిస్తున్నామని వివరించారు. పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా వారు తమ తల్లిదండ్రులకు హెల్మెట్, సీట్ బెల్ట్ ప్రాముఖ్యతను తెలియజేసేలా చేయాలని సూచించారు. ఇది ఏ ఒక్క శాఖకు సంబంధించిన విషయం కాదని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రమాద రహిత జిల్లాను సాధించగలమని అన్నారు. కొన్ని జిల్లాలో అమలు చేస్తున్న "నో హెల్మెట్ నో ఎంట్రీ" వంటి వినూత్న చర్యలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని, అలాంటి ఆలోచనలను మన జిల్లాలో కూడా అనుసరించాలని సూచించారు. అతివేగం, డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ ధరించకపోవడం, సీట్ బెల్ట్ వినియోగం లేకపోవడం వంటి కారణాల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని , వీటిపై విస్తృతంగా అవగాహన కల్పించి ప్రమాదాలను నివారించాలని పిలుపునిచ్చారు.

అన్ని శాఖలు సమన్వయంతో ఈ రోడ్డు భద్రత వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం గ్రామస్థులతో కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సర్పంచ్ భూక్య శాంతి శ్రీ, తాసిల్దార్ నాగరాజు, పంచాయతీ ఈవో వెంకటేశ్వర్లు, రవాణా, పోలీస్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా బాసరలో మాసోత్సవం...



మల్కాజిగిరి, (నిజామాబాద్ జిల్లా బాసర)ఏప్రిల్ 12: నేటి శుభోదయ.: శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో బాసర క్షేత్రంలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయం సమీపంలో ఉన్న శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమంలో మాసోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కోటి పార్థివలింగ స్తూప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిరంలో నిర్వహించిన ఈ వేడుకలు భక్తులను ఆకట్టుకున్నాయి. వేదికపై దీపారాధనతో కార్యక్రమాలు ప్రారంభమై కలశస్థాపన, పుణ్యాహవచనం, లక్ష్మీ గణపతి పూజలు నిర్వహించారు. అనంతరం వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామికి ప్రత్యేక ఆర్చనలు నిర్వహించగా, కోటి పార్థివలింగాలతో కూడిన ద్వాదశ జ్యోతిర్లింగాలకు మహారుద్రాభిషేకం, కుంకుమార్చన నిర్వహించారు. గణపతి, నవగ్రహ, రుద్ర, సరస్వతి హోమాలు, భూదాన సంకల్ప పూజలు నిర్వహించి అన్నదానం ఏర్పాటు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా హైదరాబాద్ నేరేడ్మెట్ కాకతీయ నగర్‌లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో 26 సంవత్సరాల పాటు ప్రధాన అర్చకుడిగా సేవలందించిన బ్రహ్మశ్రీ మాడుగుల బాలకృష్ణ శర్మ సేవలను వక్తలు ప్రశంసించారు. దేవాలయ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడుతూ, నిగర్వి, సంస్కృతాభిమాని అని అభివర్ణించారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మల అంబికానాథ శర్మ దంపతులు, బాలకృష్ణ




శర్మపావని దంపతులకు బ్రాహ్మణ దంపతీ పూజ నిర్వహించి ఉత్తమ సామాజిక ధార్మిక పురస్కారంతో సత్కరించారు. నాట్య గురువుల శిష్యులు ప్రదర్శించిన నృత్యాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భావ వ్యక్తీకరణతో కూడిన నృత్యాభినయాలు కళాభిమానులను అలరించాయి. ప్రతి నెల మూడవ ఆదివారం మాసోత్సవం సందర్భంగా ఇలాంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నృత్య ప్రదర్శనలకు ఆసక్తి గల నాట్య గురువులు తమ శిష్యులతో పాల్గొనాలని, ఇందుకోసం ముందస్తుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ వైశ్య ప్రముఖులు, భక్తులు, శ్రీకృష్ణసేవా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక్‌నగర్‌లో అభివృద్ధి పనుల పర్యవేక్షణ

:సీనియర్ కాంగ్రెస్ నాయకులు పిట్ల శ్రీనివాస్

మాజీ ఎమ్మెల్యే మైంపల్లి హనుమంతరావు ఆదేశాలతో కాంగ్రెస్ నాయకుల చురుకైన భాగస్వామ్యం



నేరేడ్ మెట్, ఏప్రిల్ 12:మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని వినాయక్‌నగర్ డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు సమగ్రంగా పర్యవేక్షిస్తున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పిట్ల శ్రీనివాస్ పేర్కొన్నారు . మాజీ ఎమ్మెల్యే మైంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు వినాయక్‌నగర్‌లో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్ల శ్రీనివాస్, కార్యకర్తలు ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డివిజన్‌లో జరుగుతున్న రోడ్ల మరమ్మతులు, డ్రైనేజ్ వ్యవస్థ అభివృద్ధి, పారిశుద్ధ్య పనులు తదితర కార్యక్రమాల పురోగతిని నాయకులు సమీక్షించారు. పనులు నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులు నిర్వహించాలని, అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టిపర్యవేక్షణ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడిన నాయకులు వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి హామీ ఇచ్చారు. ముఖ్యంగా తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం వంటి ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధే లక్ష్యంఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, డివిజన్‌లో సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నామని, ప్రతి సమస్యను దశలవారీగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే మైంపల్లి హనుమంతరావు సూచనలతో



ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## - ఎంపీ వద్దిరాజు భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ కు ఘన నివాళులు



న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: భారతరత్న, రాజ్యాంగ నిర్మాత, సామాజిక విప్లవకారులు,సంఘ సంస్కర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు ఘనంగా నివాళులర్పించారు. అంటరానితనం, కుల నిర్మూలన, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన మహనీయులు అంబేద్కర్ అని తన ప్రకటనలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.న్యాయ,రాజనీతి, ఆర్థిక, సామాజిక శాస్త్రాలపై పట్టు సాధించిన గొప్ప విద్యావేత్త,పండితుడు అంబేద్కర్ అని ఆయన కొనియాడారు.అంబేద్కర్ దేశానికి గొప్ప లిఖిత రాజ్యాంగాన్ని అందించారని,అందులో స్వేచ్ఛ, న్యాయం,సమానత్వం,లౌకికవాదానికి ప్రత్యేక స్థానం కల్పించారని ఎంపీ వద్దిరాజు వివరించారు.చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు రాజ్యాంగంలో ఆర్టికల్ 3 పొందుపర్చిన దార్శనికులు అంబేద్కర్ అని,దీంతో తెలంగాణ అవతరణ జరిగిందన్నారు.ఆ మహనీయుడి స్ఫూర్తితో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పలు పథకాలు,కార్యక్రమాలకు రూపకల్పన చేసి రాష్ట్రాన్ని దేశం మొత్తంమీద అగ్రగామిగా తీర్చిదిద్దారని చెప్పారు."దళితబంధు"పథకం తెచ్చి ఎస్సీల జీవితాల నుంచి చీకట్లను పారద్రోలి వెలుగులు నింపిన మహానేత కేసీఆర్ అని ఆయన కొనియాడారు.అన్ని వర్గాల వారికి ఉన్నత విద్యను మరింత చేరువ చేసేందుకు గాను పెద్ద సంఖ్యలో గురుకులాలు ప్రారంభించారని,విదేశాలలో విద్యనభ్యసించే ఎస్సీల కోసం "అంబేడ్కర్ ఓవర్సీస్"పథకానికి తెచ్చి 20 లక్షల రూపాయల చొప్పున ఉచితంగా సాయమందించిన మహానేత కేసీఆర్ అని ఎంపీ రవిచంద్ర ప్రస్తుతించారు. అంబేడ్కర్ పేరిట అధునాతన సచివాలయాన్ని నిర్మించారని, దాని పక్కనే 125 అడుగుల ఎత్తు గల కాంస్య విగ్రహాన్ని నెలకొల్పి రాజ్యాంగ నిర్మాత పట్ల తనకున్న గౌరవాభిమానాలను కేసీఆర్ ప్రపంచానికి చాటి చెప్పారని ఎంపీ వద్దిరాజు తెలిపారు.

## మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫేర్‌వెల్ వేడుకలు

విద్యార్థుల కళాత్మక ప్రదర్శనలు ఆకట్టుకున్న వేడుకలు

భావోద్వేగంతో వీడ్కోలు పలికిన ఫైనల్ ఇయర్ విద్యార్థులు



మల్కాజిగిరి, ఏప్రిల్ 12:మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం నిర్వహించిన ఫైనల్ ఇయర్ విద్యార్థుల వీడ్కోలు సమావేశం (ఫేర్‌వెల్) అత్యంత వైభవంగా జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బండి రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బండి రాజు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. కళాశాలలో గడిపిన సమయం విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి కీలకమని, ఇక్కడ పొందిన విలువలు వారి భవిష్యత్తుకు పునాది కావాలని పేర్కొన్నారు. కేవలం ఉద్యోగాలకే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి ఫేర్‌వెల్ వేడుకల్లో భాగంగా జూనియర్ విద్యార్థులు తమ సీనియర్లకు అంకితం చేస్తూ నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు, వినోద కార్యక్రమాలు ఆహూతులను ఉర్రూతలూగించాయి. కళాశాల ప్రాంగణం సందడి వాతావరణంతో కళకళలాడింది.



భావోద్వేగానికి లోనైన విద్యార్థులు మూడేళ్ల అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఫైనల్ ఇయర్ విద్యార్థులు భావోద్వేగానికి లోనయ్యారు. సహపాఠులతో గడిపిన స్మృతులను పంచుకుంటూ ఆనందంతో పాటు విడిపోవాల్సిన బాధను వ్యక్తం చేశారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అధ్యాపకుల ఆశీస్సులు ఈ సందర్భంగా అధ్యాపకులు విద్యార్థులకు భవిష్యత్తులో విజయవంతంగా ముందుకు సాగాలని ఆశీర్వదించారు. కష్టపడి చదివి మంచి స్థాయికి చేరుకోవాలని, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## 48వ డివిజన్లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల 48వ డివిజన్లో దానవాయిగూడెం పార్కు దగ్గర సోమవారం కాంగ్రెస్ డివిజన్ నాయకులు అల్లే సాయి కిరణ్, బోజెడ్ల సత్యనారాయణ, సింగం అంజయ్య, కంకిపాటి శ్రీనివాసరావు వారి ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆశీస్సులతో సోమవారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని పేద ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అల్లె సాయికిరణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో 48వ డివిజన్లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అన్నింటినీ అమలు చేసి ప్రజలకు చేరవేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోయ బాలాజీ, వార శివ, ఎస్కే జహీర్, మేచిని రామకృష్ణ, యాక లక్ష్మి, తరుణ్, సారంగపాణి, రాహుల్ రెడ్డి, కిషోర్, మూర్తి, కాంగ్రెస్ నాయకులు ఆశ వర్కర్లు ఆర్పీల అంగన్వాడి కార్యకర్తలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి

: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

– ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.కల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామానికి చెందిన ప్రజలు గ్రామంలోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాలకు సంబంధించిన స్థలం ఆక్రమణకు గురైందని, సంరక్షించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్, మండల విద్యాశాఖ అధికారికి రాస్తు పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కూసుమంచి మండలం ముత్యాలగూడెం గ్రామానికి చెందిన బి. స్వప్న తనకు మతి స్థిమితం సరిగ్గా ఉండదని, సదరం సర్టిఫికెట్ ఉందని, తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఆర్డిఓ కు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. బోనకల్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ఎం.దేవేంద్రరావు రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు ద్వారా రాపల్లిలో క్రయం పొందిన వ్యవసాయ భూమిని నకిలీ సాధా బైనామా ద్వారా మంజుల సునీల్ పేరున మార్పిడి చేసి పట్టా పాస్ పుస్తకము మంజూరు చేశారని, దానిని రద్దుచేసి తన పేరు మీద పట్టా పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఆర్డిఓ కు రాస్తూ పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొణిజెర్ల మండలం గుబ్బగుర్తి గ్రామ పంచాయతీ వాసులు పెద్దమ్మ తల్లి దేవాలయం స్థలాన్ని కొంతమంది ఆక్రమణ చేస్తున్నారని దానిని సర్వే చేయించి భవిష్యత్తులో ఎటువంటి ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ డి విభాగం పర్యవేక్షకులకు రాస్తూ వెంటనే ఆర్డిఓ ద్వారా విచారణ చేయించి వారం రోజులలో రిపోర్ట్ అందించాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి

: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

– ఏప్రిల్ 16న మండల స్థాయిలో ప్రజా పాలన కార్యక్రమాలు గ్రామసభల తరహాలో నిర్వహణ

– పీఎం రాహత్ పథకం ద్వారా ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల వరకు క్యాష్‌లెస్ చికిత్స

– రాహ-వీర్ పథకం క్రింద గోల్డెన్ అవర్‌లో సహాయం చేసిన వారికి 25 వేలు బహుమతి

– ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: రోడ్డు ప్రమాదాల నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఏప్రిల్ 16న మండల స్థాయిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ సభల తరహాలో నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణాలు పరిశుభ్రంగా ఉంచాలని, శానిటేషన్‌ను నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని తెలిపారు. ఉపయోగంలో లేని పాత ఫర్నిచర్, స్క్రాప్ వాహనాలను తొలగించాలని, ఫీల్డ్ సందర్శనల్లో ఇవి కనిపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 30 బ్లాక్ స్పాట్లను గుర్తించామని, అక్కడే 50 శాతం కంటే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ బ్లాక్ స్పాట్లను యుద్ధ ప్రాతిపదికన సరి చేయాలని, అలాగే కొత్తగా ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. "రాహ-వీర్", "పీఎం రాహత్" పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. రాహ వీర్ పథకం ప్రకారం ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని గోల్డెన్ అవర్‌లో ఆసుపత్రికి చేర్చిన వారికి 25 వేల రూపాయలు బహుమతి లభిస్తుందని, పీఎం రాహత్ పథకం ప్రకారం ప్రమాద బాధితులకు ఆసుపత్రుల్లో లక్షన్నర వరకు క్యాష్‌లెస్ చికిత్స అందుబాటులో ఉంటుందని వివరించారు. ఈ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంచి గోల్డెన్ అవర్‌ను సమర్థవంతంగా వినియోగించి ప్రాణాలను కాపాడాలని సూచించారు.ప్రైవేట్ పాఠశాల బస్సులు, వాహనాల ఫిట్‌నెస్, డ్రైవర్ల ఆరోగ్య పరిస్థితిని తప్పని సరిగా పరిశీలించి నివేదిక సమర్పించాలని ఆర్టిఓ ను ఆదేశించారు. రోడ్డు భద్రతపై గ్రామ సభలను నిర్వహించాలని,ముఖ్యంగా లారీ డ్రైవర్లు వంటి కమర్షియల్ డ్రైవర్లకు కంటి పరీక్ష శిబిరాలను యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలని తెలిపారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, ఇంచార్జీ ఆర్టిఓ జె.ఎన్ శ్రీనివాస రావు, ఏఎంవిఐ లు జి. దినేష్, జి. సుమలత, ఆర్టీఏ మెంబర్ జి.వెంకన్న, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాన్ని ప్రారంభించిన రాయల నాగేశ్వరరావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం గ్రానైట్ అండ్ ట్రేడర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బను కట్ చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరం నందు ప్రముఖ హాస్పిటల్ హైదరాబాద్ యశోద వైద్య బృందం చే నిర్వహించబడింది. ఖమ్మంలోని ప్రముఖ నేత్ర వైద్యులు వాసన్ ఐ కేర్ వారు, సాయి కేర్స్ డెంటల్ వారు పాల్గొనడం జరిగింది. ఈ శిబిరంలో డాక్టర్ పర్యవేక్షణలో ఉచితంగా పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుర్రాలపాడు ఏడవ డివిజన్ కౌన్సిలర్ బుర్ర మహేష్, స్లాబ్ ఫ్యాక్టరీ ఓనర్ అసోసియేషన్ సెక్రటరీ గోపాల్ రావు, కోశాధికారి పరమేశ్వర్ రెడ్డి, సభ్యులు పాల్గొని హర్షం వ్యక్తం చేయడం జరిగింది. సంఘం సలహాదారులు అదాలత్ నరేంద్ర వారి సలహా మేరకు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మరో గౌరవ సలహాదారులు వెంపటి వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు వెంపటి ఉపేందర్, అధ్యక్షులు నూనావత్ కిషన్, సెక్రటరీ జానీ పాషా, ట్రెజరర్ ఆకుల సైదులు, ఉపాధ్యక్షులు ఎస్ కే నజీర్ పాషా, కాత్రం గిరి, గోవింద భద్రం, కోశాధికారి 2 ముదిశెట్టి రామూర్తి, జాయింట్ సెక్రటరీ నామాల నరసింహారావు, ఈసీ మెంబెర్స్ అంజి, సభ్యులు ఉట్ల రఘు, దుర్గా రావు, వీరబాబు పాల్గొనడం జరిగింది. ఈ వైద్య శిబిరం నందు ఖమ్మం అండ్ మార్కర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సుమారు 500 మందికి వైద్య పరీక్షలు చేయించడం జరిగింది.

## వడదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వడదెబ్బ తగలకుండా ప్రజలు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఒక ప్రకటనలో తెలిపారు. ఎండదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, ఎండలో బయట తిరగవద్దని, అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని, చిన్నారులు, వయోవృద్దులు ఇంటికే పరిమితం కావాలని, ప్రతిరోజు సరిపడ త్రాగునీరు తీసుకోవాలని, వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని, బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు, టోపిని, సన్నని లేత రంగు కాటన్ వస్త్రాలను దరించాలని, ద్విచక్ర వాహనాలపై సుదూర ప్రయాణాలు చేయకూడదని, సూర్యుని కిరణాలు శరీరంపై నేరుగా పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటీతో పాటు ఓ.ఆర్.ఎస్. ద్రావణాన్ని తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడుకోవచ్చున్నారు.ధిక మాంసకృత్తులు కలిగిన ఆహారాన్ని , నిల్వ ఆహారాన్ని తినవద్దని, నిలిపి ఉంచిన వాహనంలో పిల్లలను లేదా పెంపుడు జంతువులను వదిలివేయవద్దని, వాహనం లోపల ఉష్ణోగ్రత పెరిగి ప్రమాదకరంగా మారవచ్చని అన్నారు.అధిక చమట, దాహం, బలహీనత, తల తిప్పడం, కండరాలు పట్టేయడం వంటి లక్షణాలు వున్నచో వడదెబ్బగా భావించి సమీప ఆరోగ్య కేంద్రం తీసుకెళ్లాలని కోరారు. అదే విధంగా వీరికి సహాయం అందే వరకు చల్లని ప్రదేశానికి తరలించాలని, చల్లని నీటితో శరీరాన్ని తుడవాలనీ, వీలైనంత గాలి తగిలే విధంగా జాగ్రత్త వహించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గ్రామ సమస్యల పరిష్కారానికి ఎంపీ ఈటల కి వినతిపత్రం

: ఎన్. హైమారెడ్డి



శామీర్ పేట, ఏప్రిల్ 12:శామీర్‌పేట డివిజన్ పరిధిలోని గ్రామ సమస్యల పరిష్కారానికి మహిళా శక్తి మై వాయిస్ సంఘం ఆధ్వర్యంలో గ్రామస్తులు ముందుకు వచ్చారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎన్ హైమారెడ్డి నేతృత్వంలో నిర్వహించిన "మీ సమస్య మా పరిష్కారం" కార్యక్రమంలో భాగంగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్‌ను కలిసి సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. గ్రామాల్లో తాగునీరు, రహదారులు, విద్యుత్, పారిశుధ్య సమస్యలు తక్షణమే పరిష్కరించాల్సిన అవసరం ఉందని వినతిపత్రంలో ప్రస్తావించారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఎంపీ హామీ ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన పథకాన్ని మేడ్చల్ నియోజకవర్గంలోని ప్రజలకు ఉచితంగా అందిస్తూ అవగాహన కల్పిస్తున్నట్లు సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సంఘం చేపడుతున్న చర్యలు ఆదర్శంగా నిలుస్తున్నాయని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సంఘం ట్రెజరర్ రమేష్ అంబటి, గ్రామస్తులు బిక్షపతి గౌడ్, అండాలు, శేఖర్, రాము ముదిరాజ్, ఆంజనేయులు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

: జిల్లా ఆర్ టి ఏ సభ్యులు బిమిడి జైపాల్ రెడ్డి



శామీర్ పేట, ఏప్రిల్ 12:పేదల సొంతింటి కలను సాకారం చేయడం ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్, షామీర్‌పేట్ 300వ డివిజన్ దేవరయాంజాల్‌లో ప్రజా ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భీమిడి జైపాల్ రెడ్డి హాజరై లబ్ధిదారులు మామిడ్ల అశోక్ దంపతులు సుమారు రూ.5 లక్షల వ్యయంతో నిర్మించుకున్న గృహాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు గృహ వసతి కల్పించడం జరుగుతోందన్నారు. పేదల జీవన ప్రమాణాల పెంపులో ఇటువంటి సంక్షేమ పథకాలు కీలకమని, ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని లబ్ధిదారులు సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు మంజూరు చేసే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.కార్యక్రమం అనంతరం అతిథులను సన్మానించారు. గృహ నిర్మాణం పూర్తవడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ తమకు సహకరించిన నాయకులు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ తిరుపతి శంకర్ గౌడ్, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు విలాసాగర్ అశోక్, శ్రీ సీతారామ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పేండం లక్ష్మీనారాయణ, యువ నాయకుడు నక్క సందీప్ గౌడ్, మాజీ ధర్మకర్తలు ఎల్లెంకి భారతి, వలందాసు మురళి గౌడ్, నానిగళ్ళ హరిగోపాల్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పిన్నింటి ధర్మారెడ్డి, సుతారిగుడెం దుర్గయ్య, రాజబోయిన శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు మిర్యాలకర్ సాయి కుమార్, మోత్కుల మల్లేష్ యాదవ్, రాపని శ్రీనివాస్, ఎల్ ఈరలాల్ తదితరులు పాల్గొన్నారు.



## అవినీతి మాయాజాలంలో ఖమ్మం కార్పొరేషన్

మహమ్మద్ సలాం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్ అవినీతికి అడ్డగా మారిందని ఇష్టా రాజ్యంగా ప్రజలను పట్టి పీడిస్తున్నారని తాము చెప్పిందే వేదం , తాము ఆడిందే ఆట దళారులదే రాజ్యం పట్టుకొని అధికారి రాజకీయ మత్తులో కార్పొరేషన్ పాలకులు డబ్బులేనిదే పని జరగదని బహిరంగంగా చర్చ వేదికగా మారిందని పత్రికల్లో వచ్చిన పట్టించుకునే వారు లేరని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మహమ్మద్ సలాం తీవ్రంగా మండిపడ్డారు. సోమవారం స్థానిక నరసింహ స్వామి గుట్ట వద్ద సిపిఐ ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశం లో మహమ్మద్ సలాం మాట్లాడుతూ పాలకుల సమయం పూర్తి కావస్తున్న ఈ 5 సంవత్సరాల కాలంలో ప్రజలకు మేలు జరిగింది లేదు అని కేవలం పార్టీల పేరుతో గోడలు దూకడం తప్ప అభివృద్ధి మాత్రం శూన్యం అని కార్మికులు కాంట్రాక్టర్లు ఎక్కడ బిల్లులు అక్కడ పెండింగులో ఉన్నాయ్ అని కేవలం కార్పొరేషన్ కార్యాలయానికి కొంత మంది దళారుల చేతిలో ఉందని దేశం లో ఎక్కడ ఏం లేనట్టు అధికారిని కలవకుండా చేసి పంపిస్తున్నారు. అలాంటి పిఏ లు నడుపుతున్నారు అని సలాం తీవ్రంగా విమర్శించారు. ఒక్క పక్క మున్సిపాలిటీ ల స్థలాలు కబ్జా అవుతున్న దానావాయిగూడెం పార్క్ వాటర్ ఫిల్టర్ బెడ్స్ కబ్జా కి గురవుతున్న ఎన్ని సార్లు మొరపెడుతున్న అధికారులు మామూళ్ల మత్తులో నాయకుల అండతో చివరికి మున్నేరు కూడా కబ్జా చేస్తున్నారని సలాం అన్నారు. ఈ సమావేశం లో జిల్లా కార్యవర్గ సభ్యులు యానాలి సాంబశివరెడ్డి, షేక్ సైదా, జాల నరసింహారావు, మహమ్మద్.మజీద్ , మహమ్మద్ రహిమాన్, షేక్ చానా, అశోక్ రెడ్డి, ముజమిల్ తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైళ్లలో 20 ఫోన్లు రికవరీ యజమానులకు అందజేత



శామీర్‌పేట, ఏప్రిల్ 12: శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో గత రెండు నెలలుగా దొంగిలించబడిన లేదా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల కేసులను పోలీసులు వేగంగా ఛేదించినట్లు జవహర్‌నగర్ డివిజన్ ఏసిపి కె చక్రపాణి తెలిపారు. ప్రజల ఆస్తి రక్షణకు ప్రాధాన్యం ఇస్తూ సాంకేతిక ఆధారాలతో ప్రత్యేక దృష్టి పెట్టినట్లు పేర్కొన్నారు.స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్, స్టేషన్ అడ్మిన్ సోమిరెడ్డి నేతృత్వంలో నమోదైన మొత్తం 32 ఫిర్యాదులను కేంద్ర పరికర గుర్తింపు వ్యవస్థ ద్వారా నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో 20 మొబైల్ ఫోన్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.ఈ నెల 13న ఏసిపి చక్రపాణి సమక్షంలో నిర్వహించిన కార్యక్రమంలో బాధితులకు మొబైల్ ఫోన్లను అందజేశారు. పోగొట్టుకున్న ఫోన్లు తిరిగి లభించడంతో బాధితులు ఆనందం వ్యక్తం చేస్తూ పోలీసు సిబ్బందిని అభినందించారు.ప్రజలు మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని, సాంకేతిక వేదికలను వినియోగించుకోవడం ద్వారా త్వరితగతిన రికవరీ సాధ్యమవుతుందని అధికారులు సూచించారు.

## మహిళా ఉద్యోగులకు టాయిలెట్స్ నిర్మించాలని,ప్రభుత్వ కార్యాలయాల్లో త్రాగునీటి వసతిని కల్పించాలని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని కోరిన రంగారెడ్డి జిల్లా గజిటెడ్ అధికారుల సంఘం




రాజేంద్రనగర్,ఏప్రిల్ 13(నేటి శుభోదయ):తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో కొండ విశ్వేశ్వర్ రెడ్డి, చేవెళ్ల ఎంపీకి వివిధ అంశాలపై వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు.శంషాబాద్ మండలానికి ఒక కార్యక్రమానికి విచ్చేసిన ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని పలు అంశాలతో కూడిన వినతి పత్రం అందజేశారు. మహిళలు పనిచేసే చేవెళ్ల పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలోని కార్యాలయాలలో మరుగుదొడ్లు నిర్మాణం కొరకు సుమారు 500 ప్రభుత్వ కార్యాలయాల్లో ఆర్.వో వాటర్ ప్యూరిఫైయర్స్ ఏర్పాటు కొరకు వినతి పత్రం సమర్పించారు.చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో మరుగుదొడ్లు నిర్వహణ చేపడతామని ఎంపీ హామీ ఇచ్చారు.అదేవిధంగా ఎంపి సూచనలతో వెటర్నరీ క్లినిక్ కి కావాల్సిన మౌలిక సదుపాయాలు,త్రాగునీరు వంటి సౌకర్యాలు చేపడతామని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ప్రతినిధులు సూరజ్ కుమార్ పట్నాయక్,చీఫ్ జనరల్ మేనేజర్,డిప్యూటీ జనరల్ మేనేజర్ పి కైలాష్ కాంత్ తెలిపారు.తదుపరి జిల్లా గెజిటెడ్ అధికారుల రంగారెడ్డి డైరీని ఎంపీకి ప్రధానం చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు రంగారెడ్డి జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు డాక్టర్ కె రామారావు,శ్రీనివాస్ కుమార్,నోరి శాంతి శ్రీకి శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో సెంట్రల్ ఉమెన్స్ వింగ్ ట్రెజరర్ శ్రీమతి జి.శాంతి,జిల్లా సంక్షేమ అధికారి పి.శ్రీలత,వికలాంగుల పునరావాస కేంద్ర ప్రతినిధి రమేష్,బిక్షపమ్మ,జ్ఞానేశ్వరి,సుగుణ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమిపూజ



శామీర్ పేట, (మూడు చింతల పల్లి )ఏప్రిల్ 12:మూడుచింతలపల్లి మున్సిపల్ పరిధిలోని ఉద్దమర్రి గ్రామంలో ప్రభుత్వంతో మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. మలగళ్ల లక్ష్మీ శ్రీనివాస్‌కు మంజూరైన ఈ గృహ నిర్మాణ పనులను మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేశం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు గృహ వసతి కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు స్థిర నివాసం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వ సహాయాన్ని సమర్థంగా వినియోగించుకుని గృహ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఇల్లు నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ దోసకాయల లత, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెద్దిరెడ్డి వెంకటరెడ్డి, నల్ల ప్రభాకర్, తుంకి వెంకటేష్, రాజిగళ్ల భూపాల్, శ్రవణ్ కుమార్ గుప్తా, లక్ష్మణ్ రాంగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అలియాబాద్‌లో 'అరైవ్-అలైవ్' కార్యక్రమం ప్రారంభం



శామీర్ పేట, ఏప్రిల్ 12:పౌర చైతన్యాన్ని పెంపొందించడం, మున్సిపల్ కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా అలియాబాద్ మున్సిపల్ కార్యాలయంలో 'అరైవ్-అలైవ్' కార్యక్రమాన్ని సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రముఖులు, కార్యక్రమం విజయవంతానికి మున్సిపల్ అధికారులు, పోలీసు శాఖ, పౌరుల మధ్య సమన్వయం కీలకమని పేర్కొన్నారు.

బాధ్యతాయుతమైన పౌర ప్రవర్తనను ప్రోత్సహించడం, అవగాహన కల్పించడం, స్థానిక పాలనలో ప్రజల చురుకైన భాగస్వామ్యాన్ని పెంచడం ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు.మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ సురక్షితమైన, సమాచారవంతమైన సమాజ నిర్మాణానికి.

'అరైవ్-అలైవ్' కార్యక్రమంలో ప్రజలంతా చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమములో మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, డిటిఓ మేడ్చల్, ఆర్&బి శాఖ డిఈఈ, శామీర్‌పేట్ లా అండ్ ఆర్డర్ సిఐ, మేడ్చల్ ట్రాఫిక్ సిఐలు పాల్గొన్నారు.

## నేడే బండ్లగూడ అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ జయంతి వేడుకలు.!!



రాజేంద్రనగర్,ఏప్రిల్13(నేటి శుభోదయ):భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా,ఏప్రిల్ 14మంగళవారం ఉదయం 8:30 బండ్లగూడ జాగీర్ అంబేద్కర్ చౌరస్తాలో జయంతి వేడుకలు నిర్వహిద్దాం.ఇది భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక సంస్కర్త బాబాసాహెబ్ అంబేద్కర్ 1891-1956 జ్ఞాపకార్థం జరుపుకునే జాతీయ దినోత్సవం. కావున బండ్లగూడ జాగీర్ లోని బండ్లగూడ డివిజన్,హైదర్ షాకోట్ డివిజన్,కిస్మత్పూర్ డివిజన్ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొనాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ" అంబేద్కర్ సంఘాల నాయకులు,యువకులు"అంబేద్కర్ వాదులు,పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా,నర్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్ పేర్కొన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా సేవా సమితి ఆధ్వర్యంలో బండ్లగూడ చౌరస్తాలో అంబేద్కర్ స్టార్చ్ కాడ ప్రోగ్రాం జరుగును కావున,ఈ కార్యక్రమానికి అందరూ విచ్చేసి విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాం.

## మహేశ్వరం మండల కేంద్రంలో పలు కార్యక్రమాలలో పాల్గొన్న కాకి ఈశ్వర్ ముదిరాజ్

**తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్**





( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 13:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో 13 ఏప్రిల్ 2026 సోమవారం తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ కి మహేశ్వరం ప్రీమియర్ లింగ్ ఆర్గనైజర్స్ క్రికెట్ క్రీడాకారులు తరపున మెమొంటో ఇవ్వడం జరిగింది రేపు ఉదయం 10 గంటలకు రైతు వేదిక వద్ద జరిగే మహేశ్వరం ప్రీమియర్ లీగ్ క్రికెట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగింది.మహేశ్వరం గ్రామానికి చెందిన ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ ఫస్ట్ ర్యాంకు సాధించిన షేక్ సోహెల్. మరియు ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన షేక్ సాదిక్ ఇద్దరు విద్యార్థులను ఘనంగా సన్మానం చేయడం జరిగింది. మహేశ్వరం గ్రామ పంచాయితీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా రోడ్డు భద్రత అవగాహన సదస్సులో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్. ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్. అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మొహమ్మద్ అబ్దుల్ జావిద్ . అల్లే బిక్షపతి. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారిగల్ల లాజర్. ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా. ఉప్పుగడ్డ గ్రామ సర్పంచ్ రాజు నాయక్. మహేశ్వరం గ్రామ పంచాయితీ 7వ వార్డు సభ్యులు వత్తుల శాలిని సన్నీ కుమార్.శివగంగా ఆలయ కమిటీ డైరెక్టర్లు పోతర్ల తిరుపతయ్య యాదవ్. ఏపూరి సాయిలు. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మండల చైర్మన్ మొహమ్మద్ ఇర్షాద్ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహేశ్వరం మండల అధ్యక్షులు శెట్టి అశోక్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గదగూటి జంగయ్య ముదిరాజ్. పొట్ల చందు.కాకి మల్లేష్ ముదిరాజ్. వి.సురేష్ నాయక్. మునావత్ అనిల్ నాయక్. మోతే యాదయ్య. గగనం ఆంజనేయులు. శ్రీకాంత్ ముదిరాజ్. క్రికెట్ క్రీడాకారులు ముచ్చింతల శ్రీను. కాకి గౌతమ్ . తదితరులు పాల్గొన్నారు

## మహేశ్వరం మండల కేంద్రంలో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన అధికారులు నాయకులు



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 13:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రం 8వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి సహకారంతో హెచ్ఎండిఏ నిధుల 6 లక్షల రూపాయలతో పనులు ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్. శివగంగా ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్. అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మహమ్మద్ అబ్దుల్ జావిద్ . అల్లే బిక్షపతి. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగల్ల లాజర్. ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా. ఉప్పుగడ్డ గ్రామ సర్పంచ్ రాజు నాయక్. మహేశ్వరం గ్రామ పంచాయితీ సభ్యులు వత్తుల శాలిని సన్నీ కుమార్. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మండల చైర్మన్ మొహమ్మద్ ఇర్షాద్. సేవాదళ్ మండల అధ్యక్షుడు శెట్టి అశోక్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గద గూటి జంగయ్య ముదిరాజ్. శివగంగ ఆలయ కమిటీ డైరెక్టర్లు పోతర్ల తిరుపతయ్య యాదవ్. ఏపూరి సాయిలు. గ్రామ పెద్దలు గడ్డమీది చంద్రయ్య ముదిరాజ్. కాకి సత్యనారాయణ ముదిరాజ్. మోతే యాదయ్య. గగనం ఆంజనేయులు. కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పుట్లగారి చందు. కాకి మల్లేష్ ముదిరాజ్. మునావత్ అనిల్ నాయక్. శ్రీకాంత్ ముదిరాజ్. తదితరులు పాల్గొన్నారు

## "రోడ్డు భద్రత మనందరి బాధ్యత, ఖమ్మం పాత బస్టాండ్ నుండి ఘనంగా 'అరైవ్

**– అలైవ్ ' రోడు భద్రత ర్యాలీ"**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టిజిఎస్ఆర్ టిసి) ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్ ఆధ్వర్యంలో "అరైవ్ – అలైవ్" కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీని ఘనంగా, విస్తృతంగా నిర్వహించడం జరిగింది.ఈ ర్యాలీకి ముఖ్య అతిథులుగా విచ్చేసిన టీజీఎస్ఆర్టీసీ ఖమ్మం రీజినల్ మేనేజర్ సరి రామ్ , ఆర్టీఓ కార్యాలయం అధికారి దినేష్ ర్యాలీని ప్రారంభిస్తూ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, నిర్లక్ష్యం ప్రాణనష్టాలకు దారితీస్తుందని హెచ్చరించారు.ఖమ్మం పాత బస్టాండ్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ పట్టణంలోని మయూరి సెంటర్ మీదుగా బస్ డిపో వరకు భారీ స్థాయిలో నిర్వహించబడింది. ర్యాలీ సందర్భంగా ప్రజలకు రోడ్డు నియమాలను ఖచ్చితంగా పాటించడం, అతివేగం నివారించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, తప్పనిసరిగా హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ వినియోగించాలనే అంశాలపై గట్టిగా అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిజి ఎస్ ఆర్ టి సి అధికారులు, సిబ్బంది , పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొని రోడ్డు భద్రతపై ప్రజల్లో బాధ్యతాభావం పెంపొందించేలా కృషి చేశారు.

## శ్రీ ఆదర్శలో పది విద్యార్థులకు ఘన వీడ్కోలు




చింతకాని, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, చింతకాని మండలం నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయంలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం సోమవారం జరిగింది. విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్ సూచించారు.

విద్యార్థులు సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణ , అకుంఠిత దీక్ష, ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగినప్పుడు అనుకున్న గమ్యాన్ని చేరుతారని ఆయన తెలిపారు.

విద్యార్థులు పాఠశాల తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొన్నారు . ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చావా అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు బోళ్ల రేణుక, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, పందిరి పుల్లారావు, సుధాకర్, ప్రశాంతి, పార్వతి, సుజాత, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

# ఆందోళన కరంగా వ్యవసాయ మార్కెట్ పనులు

**– భవిష్యత్ లో మిర్చి పంట భారీగా వస్తే రవాణాకు ఇబ్బందులు తలెత్తే అవకాశం**

**అభివృద్ధి పనుల్లో జాప్యంతో ఇబ్బందులు పడుతున్న రైతులు**

**– ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్జేసీ కృష్ణ**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ఆధునీకరణ పనులు ఆందోళనకరంగా సాగుతున్నాయని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాల కృష్ణ ఆరోపించారు. సోమవారం ఖమ్మం నగరంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన బి ఆర్ ఎస్ త్రీ టౌన్ ప్రాంత ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.150కోట్ల వ్యయంతో అంతర్జాతీయ స్థాయిలో మోడల్ మిర్చి మార్కెట్గా తీర్చిదిద్దుతున్నామంటూ చెప్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనులను పరిశీలిస్తే ముందస్తు ప్రణాళిక లేమితో పూర్తి వాస్తు దోషంగా జరుగుతున్నట్లుగా ఉందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో నిర్మాణం చేపట్టే మార్కెట్ విషయంలో ముందుగా చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, రైతు సంఘాలతో సమావేశాన్ని నిర్వహించి సలహాలు తీసుకోకపోవడం విడ్డూరమన్నారు. మార్కెట్ లోపలి ప్రాంగణాన్ని పెంచుతూ చుట్టూ ఉన్న రోడ్లన్నింటినీ తగ్గించడం వల్ల భవిష్యత్తుల్లో రవాణా వ్యవస్థకు తీవ్ర ఇబ్బందులను తెచ్చి పెడుతుందన్నారు. మార్కెట్ చుట్టూ ప్రస్తుతం ఉన్న 40 అడుగుల రోడ్లను కుంచించి 25అడుగులు ఉండేలా చేయడం అభివృద్ధి ఎలా అవుతుందో పాలకులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఖమ్మం నగరంలోని రోడ్లన్నింటినీ వెడల్పు చేస్తుంటే అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి జరిగే మార్కెట్ చుట్టు ఉన్న రోడ్లను తగ్గించడం సరైనది కాదన్నారు. భవిష్యత్తులో మార్కెట్కు పెద్ద మొత్తంగా మిర్చి తరలివస్తే మార్కెట్లోకి వాహనాలు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అంతేకాక గ్రెయిన్ మార్కెట్ ప్రధాన గేటు నుంచి లోపలి కి వెళ్లే రోడ్డును తొలగించి భారీ షెడ్లను నిర్మించడం పూర్తి వాస్తుదోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. భారీ వాహనాలు మార్కెట్ లోపలికి వెళ్లే పరిస్థితి లేకుండా ప్రస్తుత మార్కెట్ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. త్రీటౌన్ ప్రాంతానికి గుండెకాయ లాంటి వ్యవసాయ మార్కెట్ అభివృద్ధిని ప్రణాళిక లేమితో చేపట్టి రూ.కోట్ల ప్రజాధనాన్ని వృథా చేయడం బాధాకరమన్నారు. సంక్రాంతి నాటికే మోడల్ మార్కెట్ పనులు పూర్తి చేసి రైతులకు అప్పగిస్తామని చెప్పిన అధికారులు.. ఆ దిశగా పనులు ముగించకపోవడం మార్కెట్ లో పనులు జరిగే తీరు ను తెలియ జెస్తుందన్నారు. ఇప్పటికే వ్యవసాయ మార్కెట్లో లో ఉద్యోగుల కొరత తీవ్రంగా ఉందని.. మోడల్ మార్కెట్ పనులు పూర్తయ్యే నాటికి అంతర్జాతీయ స్థాయి మార్కెట్కు తగినట్లుగా ఉద్యోగుల నియామకం చేపట్టాలని కోరారు.అంతేకాక అంతర్జాతీయ మిర్చి హబ్ గా తయ్యారయ్యే మార్కెట్ కు అనుగుణంగా రైతులకు అవసరమైన సౌకర్యాలను సైతం సమకూర్చాలన్నారు. ప్రభుత్వమే కోల్డ్ స్టోరేజీ, గోదాముల నిర్మాణం చేపట్టి రైతులు ఉచితంగా పంటలను దాచుకునే వెసులుబాటు కల్పించాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో రూ.4కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన షెడ్లఆనవాళ్లు లేకుండా చేసిన అధికారులు, వాటికి వేలం వేసిన దాఖలాలు లేవని ఆయన అన్నారు. సమావేశంలో మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ పసుమర్తి రామ్మోహన్రావు బిఆర్ఎస్ నాయకులు కస్తూరి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# ఖమ్మం నగరంలో ట్రాఫిక్ అస్తవ్యస్తం

**– పార్కింగ్ ప్లేసులు లేక ప్రజలకు నరకయాతన**

**– వైరా రోడ్, కస్పా బజార్లో తీవ్ర రద్దీ**

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ తీవ్రమవుతోంది. నగరంలోని ప్రధాన రహదారులపై వాహనాల రద్దీ పెరుగుతుండగా సరైన పార్కింగ్ సదుపాయాలు లేకపోవడం ప్రజలకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోంది. ముఖ్యంగా వైరా రోడ్, కస్పా బజార్ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు దినచర్యగా మారాయి.వైరా రోడ్, కస్పా బజార్ ప్రాంతాలు ప్రధాన వ్యాపార కేంద్రాలుగా ఉండటంతో రోజంతా రద్దీ నెలకొంటోంది. షాపుల ముందు వాహనాలను పార్క్ చేయడం వల్ల రోడ్లు ఇరుకు రోడ్లుగా మారుతున్నాయి. దీంతో తరచూ ట్రాఫిక్ జామ్లు ఏర్పడి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని సందర్భాల్లో అత్యవసర వాహనాలు కూడా ట్రాఫిక్లో నిలిచిపోవడం ఆందోళన కలిగిస్తోంది.వైరా రోడ్లో ఆసుపత్రులు అధికంగా ఉండటంతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. రోగులు, వారి బంధువులు వాహనాలను రోడ్డుపైనే నిలిపివేయడం వల్ల ట్రాఫిక్ పూర్తిగా స్తంభించే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అంబులెన్స్లకు కూడా సరైన మార్గం దొరకని పరిస్థితులు తరచూ కనిపిస్తున్నాయి.ఇక నగరంలోని పలు ప్రాంతాల్లో తోపుడు బండ్లు, చిన్న వ్యాపారులు రోడ్లను ఆక్రమించుకుని వ్యాపారం నిర్వహించడం కూడా ట్రాఫిక్ సమస్యను మరింత పెంచుతోంది. ఫుట్పాత్లు ఆక్రమించబడటంతో పాదచారులు రోడ్లపైనే నడవాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది.ఇంతటి సమస్య ఉన్నప్పటికీ ట్రాఫిక్ నియంత్రణలో అధికారుల వైఖరిపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పీక్ అవర్స్లో సరైన ట్రాఫిక్ నిర్వహణ లేకపోవడం, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోకపోవడం, అక్రమ పార్కింగ్పై నిర్లక్ష్యం వహించడం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతోంది.మత్తు పదార్థాలకు అలవాటే అలవాటు పడ్డ యువత తమ బండ్లకు సైలెన్సర్ తీసివేసి రైల్వే అంటూ విచ్చలవిడిగా డ్రైవింగ్ చేస్తున్నప్పటికీ పట్టించుకోని ట్రాఫిక్ సిబ్బంది దీంతో వారితో పాటు ఏమీ ఎరగని బాటసారి సైతం తమ అమూల్యమైన ప్రాణాలను బలిగా పెట్టవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ప్రధానంగా ముస్తాఫానగర్ మమతా రోడ్, పాత బస్టాండ్ వరకు వైపు, కొత్త బస్టాండ్ 3 టౌన్ ప్రాంతం సారధి నగర్, ప్రకాష్ నగర్ తదితర ప్రాంతాలలో గంజాయి వంటి మత్తు పదార్థాలు సేవించి అర్ధరాత్రి వరకు విహరిస్తూ వారు చేస్తున్న ఆగడాలు లెక్కలేనన్ని. రోడ్డుమీదికి మహిళలు చిన్నారులు తో పాటు పురుషులు సైతం వారికి ఎదురు చెప్పాలంటేనే భయపడుతున్నారు. తమ వైపు ఏ తప్పు లేనప్పటికీ వారిని ప్రశ్నించాలంటే వారు ఏ విధంగా స్పందిస్తారో తమకు తమ కుటుంబ సభ్యులకు ఎప్పుడైనా హాని తలపెడతారన్న ఆందోళనతో ఏమీ చేయలేని పరిస్థితులు నెలకొన్నాయి. వీటన్నిటికీ అడ్డుకట్ట వేయాలంటే ట్రాఫిక్ పోలీసులు కఠినంగా వ్యవహరించి అల్లరి మోకపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని నగర ప్రజలు కోరుతున్నారు. అల్లరి మూకల ఆగడాలను అరికట్టేందుకు,ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రధానంగా ముస్తఫానగర్ సెంటర్లో అదేవిధంగా ప్రకాష్ నగర్, గాంధీ చౌక్ సెంటర్లలో నిత్యం బందోబస్తు నిఘా ఏర్పాటు చేసి గంజాయి బ్యాచ్ చేసే ఆగడాలను అరికట్టాలని డిమాండ్ వినిపిస్తోంది. రోజురోజుకి అభివృద్ధి చెందుతున్న ముస్తఫా నగర్, మమత రోడ్, అల్లిపురం వద్ద ఇసుక ట్రాక్టర్ సెంటర్ వద్ద అల్లరి మొక్కలు ఆగడాలు ఎక్కువయ్యాయని ప్రత్యేకంగా అక్కడ ఒక ట్రాఫిక్ కానిస్టేబుల్ ఏర్పాటు చేసి అల్లరి మూకల ఆగడాలను అరికట్టాలని మహిళలు కోరుతున్నారు. మరి ముస్తఫా నగర్ లో ప్రధాన రోడ్డు వెంబడి ఏర్పాటు చేసిన వైన్స్ వల్ల అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అక్కడ ట్రాఫిక్ నియంత్రణ లేక వైన్స్ కు మద్యం ప్రియులు వారి వెహికల్ ను ప్రజలు నివాసాలు ఉంటున్న ఇళ్ల ఎదుట ఆపి గంటల కొద్దీ వారి రాకపోకలకు అంతరాయం కలిగి ఏదైనా పనిమీద వెళ్లాలంటే అవి అడ్డుగా ఉండటంతో దిక్కు తోచని పరిస్థితిలో ఉంటున్నారు. ముఖ్యంగా ప్రధాన ప్రాంతాల్లో పార్కింగ్ స్థలాల ఏర్పాటు, అక్రమ పార్కింగ్పై కఠిన చర్యలు, రోడ్లపై ఆక్రమణల తొలగింపు, ట్రాఫిక్ పోలీసుల సంఖ్య పెంపు, వైరా రోడ్, కస్పా బజార్ తదితర ప్రాంతాలలో ప్రత్యేక ట్రాఫిక్ ప్రణాళిక అమలు చేయాలని సూచిస్తున్నారు.ఖమ్మం నగర అభివృద్ధికి ట్రాఫిక్ సమస్య ప్రధాన అడ్డంకిగా మారుతున్న నేపథ్యంలో, ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత దిగజారే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రియదర్శిని మహిళా ఇంజినీరింగ్ కళాశాలకు స్వయంప్రతిపత్తి హోదా

**విద్యా నాణ్యతకు నూతన దిశ**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రియదర్శిని మహిళా ఇంజినీరింగ్ కళాశాలకు 202627 విద్యా సంవత్సరం నుండి స్వయంప్రతిపత్తి హోదా లభించినందుకు కళాశాల యాజమాన్యం ఆనందం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల మహిళా విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యను అందించాలనే లక్ష్యంతో స్థాపించిన మా కళాశాలకు స్వయంప్రతిపత్తి హోదా రావడం గర్వకారణమని, ఈ హోదాతో విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించే విధంగా ఆధునిక పాఠ్య ప్రణాళికలు, పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన శిక్షణా కార్యక్రమాలు అమలు చేస్తాము. మహిళా సాధికారతకు ఇది మరో ముందడుగు అని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ స్వయంప్రతిపత్తి హోదా వల్ల విద్యా ప్రమాణాలను మరింత మెరుగు పరచడానికి అవకాశం లభించింది. నూతన సిలబస్ రూపకల్పన, పరిశోధన, ఇంటర్న్షిప్లు, ప్లేస్మెంట్, హ్యాకథాన్లు వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని, మా అధ్యాపకులు ఈ విజయానికి ప్రధాన ఆధారం, వారి నిబద్ధత, కృషి, విద్యార్థులపై చూపుతున్న శ్రద్ధ వల్లే ఈ హోదా సాధ్యమైందని, రాబోయే రోజుల్లో ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్లు, రీసెర్చ్ అవకాశాలు పెంచి, అధ్యాపకుల నైపుణ్యాలను మరింత పెంపొందించడానికి చర్యలు తీసుకుంటామని,మహిళా విద్యార్థుల సాధికారత మా సంస్థ స్థాపన లక్ష్యం. ఈ స్వయంప్రతిపత్తి హోదా ద్వారా గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాల విద్య అందించ గలుగుతామని, వారిని సాంకేతికంగా, సామాజికంగా, నాయకత్వ లక్షణాలతో అభివృద్ధి చేసి సమాజంలో మార్పు తీసుకురాగల నాయకులుగా తీర్చిదిద్దడం మా ధ్యేయం అని తెలిపారు.అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ ప్రియదర్శిని మహిళా ఇంజినీరింగ్ కళాశాలకు స్వయంప్రతిపత్తి హోదా రావడం చాలా ఆనందంగా ఉందని,ఈ హోదా ద్వారా విద్యార్థులకు మరింత మెరుగైన విద్యను అందించే అవకాశం లభించిందని. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా సిలబస్లో మార్పులు చేసి, ప్రాక్టికల్ నాలెడ్జ్పై ఎక్కువగా దృష్టి పెడతామని తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు ఈ విజయాన్ని సంబరంగా జరుపుకున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు



ఏన్కూరు, నేటి శుభోదయ:::పదో తరగతి పరీక్షలు సోమవారంతో ప్రశాంతంగా ముగిశాయి.మార్చి 14న ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు ఏన్కూర్ మండలంలోని తిమ్మారావుపేట పరీక్ష కేంద్రంలో మూలపోచారం, తిమ్మారావుపేట, బరద రాఘవాపురం, సెంట్ మేరీస్, పాఠశాల నుండి మొత్తం 85 మంది విద్యార్థులు హాజరయ్యారు.ఏన్కూరు పరీక్ష కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జన్నారం,టి జి.ఆర్.ఎస్ ఎన్కూర్, కేజీబీవీ,గుడ్ న్యూస్ హైస్కూల్ నుండి 188 మంది గాను186 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనారు.మండలంలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు.సుదీర్ఘ కాలంగా జరిగిన పరీక్షలు రెండు పరీక్ష కేంద్రాలలో 273 మంది విద్యార్థులకు గాను 271 మంది పరీక్షలు రాశారు.బాలికల ఉన్నత పాఠశాల ఏన్కూర్ పాఠశాల నుండి ఒకరు మరియు జన్నారం పాఠశాల నుండి ఒకరు పరీక్షలకు గైర్హాజరైనారు.పరీక్షల నిర్వహణకు పరీక్షల కేంద్రంలో విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలను పూర్తి స్థాయిలో కల్పించినట్లు ఆయా సెంటర్ల చీఫ్ సూపరింటెండెంట్స్ జి.నాగరాజు,బి.లక్ష్మా తెలిపారు.పరీక్షలు మొదలైనప్పటి నుండి ఎటువంటి సంఘటన చోటు చేసుకోకుండా ముగించడంతో ఊపిరి పీల్చుకున్నారు.విద్యార్థులు పరీక్షల కేంద్రం నుండి బయటకు వస్తూ ఆనందోత్సవాలతో కేరింతలతో సంతోషాన్ని వెలుబుచ్చినారు.

## కవితలో రిక్రూట్మెంట్ డ్రైవ్



ఖమ్మం, నేటి శుభోదయ :: సోమవారం ఖమ్మంలో గల స్థానిక కవితా మెమోరియల్ డిగ్రీ కళాశాలలో ఏ వి కె ఎస్ కంపెనీవారు క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్ లో కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాలకు చెందిన 22 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనారు. ఈ కార్యక్రమంలో కంపెనీ సీఈఓ కృష్ణ విజయభాస్కర్, దేవేందర్, మణికంఠ, పాల్గొన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కోట అప్పిరెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి.రమణారావు ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ ఆఫీసర్ ఆర్ పాపారావు అభినందించారు.

## సజ్జన్ పల్లి గ్రామంలో డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ విజయవంతం చేయండి

**అలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు**

**సజ్జన్ పల్లి గ్రామ వార్డు సభ్యులు కత్తుల కృష్ణ**



మొయినాబాద్ ఏప్రిల్ 13 నేటి శుభోదయ: బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల కోసం యువత పని చేయాలనీ సోమవారం నాడు పత్రిక విలేఖరి సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో అలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు మాట్లాడుతూ రేపు అనగా 14వ తేదీన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సజ్జన్ పల్లి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా విగ్రహావిష్కరణ మహోత్సవం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేవేళ్ల నియోజవర్గం శాసనసభ్యులు కాలే యాదయ్య, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, చేవెళ్ల నియోజవర్గం మాజీ ఎమ్మెల్యే,కే. ఎస్ రత్నం,కాంగ్రెస్ పార్టీ చేవేళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేనా భీమ్ భరత్, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలగంటి మధుసూదన్ రెడ్డి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు, కనకమామిడి గ్రామపంచాయతీ సర్పంచ్ అంతి రెడ్డి గారి శ్రీ దివ్య మురళీధర్ రెడ్డి, వివిధ గ్రామాల ప్రజాప్రతితులు రాజకీయ నాయకులు, అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు, దళిత సంఘాల నాయకులు పాల్గొంటారని మీడియాకు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర మీడియా కార్యదర్శి పానగారి యాదగిరి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మొయినాబాద్ మండల అధ్యక్షులు కమ్మదం నరసింహ,కోడి జుట్టు శ్రీనివాస్, 9వ వార్డు సభ్యులు పట్లోళ్ల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

జనరల్ న్యూస్

మంగళవారం - 14 - ఏప్రిల్ - 2026

## 48వ డివిజన్ గణేష్ నగర్ ప్రాంతంలో

# ప్రభుత్వ అధికార్ల సమన్వయంతో

**మిషన్ భగీరథ పైపులను, కొత్త కరెంటు**

**స్తంభాలను ఏర్పాటు చేస్తున్న కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల 48వ డివిజన్ గణేష్ నగర్ ప్రాంతంలో ప్రజలకు మంచినీటి కష్టాలకు చెక్ పెట్టే విధంగా డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు మిషన్ భగీరథ పైపులను ప్రభుత్వం అధికారుల సమన్వయంతో ఏర్పాటు చేస్తూ పైపుల ఏర్పాటు చేసే క్రమంలో అడ్డుగా వస్తున్న బండ రాళ్లను తొలగించి



పూర్తిస్థాయిలో పారదర్శకంగా భగీరథ పైపుల ఏర్పాటు చేస్తుంది . అదేవిధంగా ఈ ప్రాంతంలో ప్రమాదకరంగా ఉన్న పాత విద్యుత్ స్తంభాలను తొలగించి వాటి స్థానంలో విద్యుత్ అధికారులచే కొత్త స్తంభాలను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని డివిజన్ కార్పొరేటర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. డివిజన్ లో జరుగుతున్న ఈ అభివృద్ధి పనుల పై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమంలో డివిజన్ బిఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమానికి ఆహ్వానం

**= కాకి ఈశ్వర్ ముదిరాజ్**

**(తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్**

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్:)**



(నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 13:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో పోలీస్ స్టేషన్ దగ్గర అంబేద్కర్ చౌరస్తా లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించడానికి. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి విచ్చేయడం జరుగుతుంది కాబట్టి మన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు మహేశ్వరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ .వైస్ చైర్మన్ .డైరెక్టర్లు .ఆలయ కమిటీ చైర్మన్లు.వైస్ చైర్మన్లు. డైరెక్టర్లు.మాజీ జెడ్పిటిసిలు .మాజీ ఎంపీటీసీలు.మాజీ సర్పంచులు. నూతన సర్పంచులు. మాజీ ఉప సర్పంచులు.నూతన ఉపసర్పంచులు.మాజీ వార్డ్ నెంబర్లు. నూతన వార్డు మెంబర్లు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు. విద్యా కమిటీ చైర్మన్ లు. విద్యా కమిటీ సభ్యులు.కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు. కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు. కమిటీ సభ్యులు. అనుబంధ సంఘాలు ఎస్సీ ఎస్టీ బీసీ. మైనార్టీ. మహిళ. యువజన. నసుయ్ ఎన్ఎస్యుఐ . సంఘాల అధ్యక్షులు. ప్రతినిధులు. సభ్యులు. గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు. నూతన అధ్యక్షులు. కమిటీ సభ్యులు. పత్రిక మిత్రులు.అందరూ రేపు మంగళవారం రోజున ఉదయం 09 గంటలకు సకాలంలో విచ్చేసి కార్యక్రమంలో పాల్గొనాలని కోరడమైనది కాకి ఈశ్వర్ ముదిరాజ్కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహేశ్వరం మండలం రంగారెడ్డి జిల్లా

## రోడ్డు భద్రతపై అవగాహన పెంపు కార్యక్రమం

**:ఏ సి పి. చక్రపాణి**




శామీర్‌పేట, ఏప్రిల్ 13: రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి పౌరుడు బాధ్యతతో వ్యవహరించాలని జవహర్‌నగర్ జోన్ ఏసిపి కె చక్రపాణి సూచించారు. శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో "అరైవ్ అలైవ్2026" కార్యక్రమంలో భాగంగా శామీర్‌పేట గ్రామంలోని రాజీవ్ రహదారి వద్ద రోడ్డు భద్రత గ్రామ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసిపి చక్రపాణి మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు.ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం ప్రాణరక్షకమని వివరించి, నిర్లక్ష్యం వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగులు, యువజన సంఘ ప్రతినిధులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. 13ఎస్ ఎమ్ పి టి 4 శామీర్పేట పీఎస్ పరిధిలో(శామీర్ పేట డివిజన్ )అరైవ్-ఆలైవ్ 2026 కార్యక్రమంలో పాల్గొన్న ఏసిపి చక్రపాణి,పోలీస్ సిబ్బంది,స్థానిక ప్రజాప్రతినిధులు,ప్రజలు తదితరులు

## వెల్జాల్ లో 'అరైవ్ అలైవ్ ' రోడ్డు భద్రత పై అవగాహన

**-గ్రామంలో (సి,సి కెమెరా)లు ఏర్పాటు చెయ్యాలని విజ్ఞప్తి**

**- ఇన్స్పెక్టర్ జానకిరామ్ రెడ్డి -సర్పంచ్ వానరాసి రాములమ్మ**



నేటిశుభోదయ: తలకొండపల్లి తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో సర్పంచి వానరాశి రాములమ్మ నేతృత్వంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామస్థుల భాగస్వామ్యంతో 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా తలకొండపల్లి ఇన్స్పెక్టర్ జానకిరామ్ రెడ్డి, ఎస్సై శేఖర్, మాజీ ఎంపీపీ సీఎం శ్రీనివాస్ యాదవ్, ఏం సి డైరెక్టర్ చెర్ల వెంకటరెడ్డి, జిల్లా కో ఆప్షన్ మాజీ సభ్యుడు ముజుబుర్ రహమాన్,పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ జానకిరామ్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ రోడ్డు సంకేతాల ప్రాముఖ్యత,పాదచారుల కోసం జీబ్రా క్రాసింగ్ వినియోగం,మైనర్లు వాహనాలు నడపకూడదనే నిబంధనలు వివరించారు.అలాగే మద్యం సేవించి వాహనం నడపరాదని,హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలనే అంశాలపై గ్రామ ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించారు.రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని వెల్జాల్ గ్రామ నాయకులకు,వ్యాపారస్తులకు,యువకులకు తెలియజేయడం జరిగింది.అనంతరం గ్రామంలో (నిఘా నేత్రాలు)సి.

సి కెమెరా ల ఏర్పాటు గురించి కార్యక్రమంలో మాట్లాడారు.నాయకులు వ్యాపారస్తులు సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆర్థికంగా సహాయ సహకారాలు సమకూర్చి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.పాలకవర్గం సభ్యులు,నాయకులు వ్యాపారస్తులు సీసీ కెమెరాల ఏర్పాటుకు మా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలక వర్గం సభ్యులు,వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు,ప్రభుత్వ ఉద్యోగులు,వ్యాపారస్తులు,గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

# జీరో మాతృ శిశు మరణాలు లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలి

**: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- ప్రతి ప్రసవం సురక్షితం అనే సందేశం ప్రజలకు చేరాలి**

**హై రిస్క్ గర్భిణీల గుర్తింపు, ప్రత్యేక పర్యవేక్షణ కీలకం**

**- పాఠశాలల్లో పోక్సో అవగాహన, పిల్లల భద్రతపై ప్రత్యేక చర్యలు**

**- మాతృ శిశు మరణాలు తగ్గింపు, సంక్షేమ శాఖపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలో జీరో మాతృ, శిశు మరణాలు లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో మాతృ, శిశు మరణాలు తగ్గింపు, సంక్షేమ శాఖపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ప్రతి ప్రసవం సురక్షితంలిగా జరుగుతుందనే సందేశం ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో జీరో మాతృ, శిశు మరణాల లక్ష్య సాధనకు అన్ని విభాగాలు సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని అన్నారు.ప్రతి పీహెచ్‌సీ పరిధిలో హై రిస్క్ గర్భిణీలను తప్పనిసరిగా గుర్తించాలన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ అధ్యయనాల ప్రకారం 12 నుండి 15 శాతం గర్భిణీలు హై రిస్క్ కేటగిరీలో ఉంటారని తెలిపారు. ఏ పీహెచ్‌సీ హై రిస్క్ కేసులు లేవని నివేదిస్తే గుర్తింపు ప్రక్రియలో లోపాలు ఉన్నట్లేనని, అలాంటి ప్రాంతాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు.ప్రస్తుతం ఉన్న హై రిస్క్ గర్భిణీలను ఒక్క వారం లోపు పూర్తి స్థాయిలో గుర్తించి, వారి కోసం బర్త్ ప్లానింగ్ సిద్ధం చేయాలని సూచించారు. ఆరోగ్య శాఖలో అందుబాటు లో ఉన్న మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించి ప్రతి పీహెచ్‌సీకి అవసరమైన సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు.ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ వారం నిర్వహించి, సున్నిత వర్గాల పిల్లల పూర్తి స్థాయి డేటా సేకరణ చేపట్టాలని ఆదేశించారు. పాఠశాలకు వెళ్లని పిల్లలు, అనాథలు, బాల కార్మికులు, సదరం కేటగిరీ పిల్లల వివరాలు సమగ్రంగా సేకరించి, అన్ని శాఖలతో సమన్వయం చేసి వారికి ప్రభుత్వ పథకాలు పూర్తి స్థాయిలో అందేలా చూడాలని తెలిపారు. పాఠశాలల్లో పోక్సో చట్టం అమలు బాధ్యతను ఉపాధ్యాయులకు అప్పగించి, బాలలపై దుర్వినియోగాన్ని గుర్తించేలా ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించా లని సూచించారు.పాఠశాలల్లో పిల్లల ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించే ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలని, ఐసిడిఎస్, విద్యా శాఖలు ఈ అంశంపై పర్యవేక్షణ చేయాలని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆరోగ్య సమస్యలు ఉన్న పిల్లలను గుర్తించి అవసరమైన చికిత్స అందించాలనీ, అవసరమైతే పెద్ద ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించాలన్నారు. ఆర్‌బీఎస్‌కే బృందాలు అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి పిల్లల ఆరోగ్యాన్ని పర్యవేక్షించాలని ఆదేశించారు. మాతృ, శిశు మరణాల ప్రతి ఘటనను విశ్లేషించి కారణాలను గుర్తించి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామ స్థాయిలో ఆశా, అంగన్‌వాడీ సిబ్బంది చురుకుగా పని చేసి గర్భిణీల ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్, డి.డబ్ల్యు.ఓ. వేల్పుల విజేత,



డిసిపిఓ విష్ణు వందన, విద్యా శాఖ, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యువతను క్రీడల వైపు మళ్లించిన సంసద్ ఖేల్ మహోత్సవ్

**ఉత్కంఠభరిత ఫైనల్‌లో పాపిరెడ్డిగూడ విజేత-కొండారెడ్డిపల్లి రన్నరప్**

**మత్తుకు నో చెప్పండి క్రీడలకు అవును చెప్పండి: సీఐ నరహరి**



కేశంపేట, నేటి శుభోదయ :ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్‌లో భాగంగా కేశంపేట మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించబడింది. ఈ టోర్నమెంట్‌ను మండల కోఆర్డినేటర్లు కంచుకోట మహేష్, కర్రెడ్ల నరేందర్ రెడ్డి, యుగేందర్, దాసరి మహేష్ సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల నుండి జట్లు పాల్గొని ఉత్సాహంగా పోటీ పడ్డాయి. ఫైనల్ మ్యాచ్ లో పాపిరెడ్డి గూడ జట్టు అద్భుత ప్రదర్శన కనబరిచి విజేతగా నిలవగా, కొండారెడ్డిపల్లి జట్టు రన్నరప్‌గా నిలిచింది. పోటీలు క్రీడాస్ఫూర్తితో సాగి ప్రేక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐ నరహరి హాజరై ఫైనల్ మ్యాచ్‌కు టాస్ వేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. క్రీడలు శారీరక, మానసిక వికాసానికి దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా కార్యదర్శి కానం ఉదయ్ కుమార్ గౌడ్, అధికార ప్రతినిధి శివాజీ, నాయకులు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## (రాగి అంబలి)పంపిణీ చేసిన కుమ్మరి వెంకటయ్య

**-వెల్జాల్ చలివేంద్రం దగ్గర రాగి అంబలి పంపిణి**

**కుమ్మరి వెంకటయ్య (పాల బూత్)...ఆధ్వర్యంలో రాగి అంబలి పంపిణి**




రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని ప్రధాన రహదారిపై తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఏర్పాటు చేసిన చలివేంద్రం దగ్గర తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామనికి చెందిన కుమ్మరి వెంకటయ్య (పాల బూత్ ) ఆధ్వర్యంలో వేసవి కాలం ప్రజల దాహోర్తి తీర్చడానికి బాటసారిలకు వాహనం దారులకు రాగి అంబలి పంపిణి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ వెల్జాల్ గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన రాఘవేంద్ర గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దహర్తిని తీర్చడానికి మంచి ఆలోచనతో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామంలోని ఎస్ బి ఐ బ్యాంకు దగ్గరికి వచ్చిన ప్రజలు చల్లటి నీరు,మాజీగా, అంబలి తాగి వారి దాహోర్తిని తీర్చుకుంటున్నారు.గ్రామంలో గెలిచిన ఓడిన ప్రజా అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుమణి రాఘవేందర్ గౌడ్,శ్రీశైలం గౌడ్,విజయ్ యాదవ్,రాజు,,రాము,రాఘవేందర్,పృధ్వి,గ్రామస్తులు యువకులు )తదితరులు పాల్గొన్నారు.

## తుక్కుగూడలో యువకుడు అదృశ్యం పోలీసులకు ఫిర్యాదు



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 13:)(13-04-2026) సాయంత్రం 5:00 గంటలకు మహేశ్వరం మండలం తుక్కుగూడ గ్రామానికి చెందిన పాతిరి అరుణ (భర్త: పాతిరి శ్రీను, వయస్సు: 23 సంవత్సరాలు, వృత్తి: హెయిర్స్ వ్యాపారం, కులం: బుడగ జంగం) మహేశ్వరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.ఫిర్యాదు వివరాల ప్రకారం, సుమారు 10 సంవత్సరాల క్రితం ఆమెకు పాతిరి శ్రీను (తండ్రి: పాతిరి జమయ్య, వయస్సు: 26 సంవత్సరాలు, వృత్తి: హెయిర్స్ వ్యాపారం)తో వివాహం జరిగింది. 10-04-2026 తేదీ సాయంత్రం 7:00 గంటల సమయంలో తన భర్త ఒక షార్ట్ ఫిల్మ్‌లో నటించేందుకు సెలెక్షన్ కోసం వెళ్లాల్సి ఉందని, ఉప్పల్‌లో పరిచయాలు ఉన్నాయని చెప్పి ఇంటి నుంచి వెళ్లినట్లు తెలిపింది. 11-04-2026 ఉదయం సుమారు 6:00 గంటలకు అతను ఫోన్ చేసి, తన ఫోన్‌కు నెట్‌వర్క్ ఉండకపోవచ్చని, తానే తర్వాత కాల్ చేస్తానని చెప్పినట్లు తెలిపింది. అయితే ఆ తర్వాత నుండి ఇప్పటి వరకు అతను ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంతో పాటు, అతని మొబైల్ నంబర్ (7993273699)కు కాల్ చేస్తే "అవుట్ ఆఫ్ నెట్‌వర్క్ కవరేజ్" అని వస్తోందని ఫిర్యాదులో పేర్కొంది. అదృశ్యమైన వ్యక్తి వివరాలు: గోధుమవర్ణం, ఎత్తు సుమారు 5.5 అడుగులు, ఇంటి నుండి వెళ్లేటప్పుడు నల్ల రంగు షర్ట్ మరియు నల్ల ప్యాంట్ ధరించి ఉన్నాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## సీనియర్ రాజకీయవేత్త ఆళ్ల వెంకటరెడ్డి మృతి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగర పరిధిలోని అల్లీపురం సహకార పరపతి సంఘం (సొసైటీ)మాజీ అధ్యక్షులు, జిల్లా వినియోగదారుల సంఘం మాజీ ఉపాధ్యక్షులు , నగర శివారు అగ్రహారానికి చెందిన ఆళ్ళ వెంకటరెడ్డి సోమవారం ఉదయం హైదరాబాద్ లో తుది శ్వాస విడిచారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాదులో చికిత్స తీసుకుంటూ మృతి చెందారు. ఆయనకు భార్య అనసూర్య, కుమారుడు ఈనాడు దినపత్రిక సీనియర్ జర్నలిస్ట్ ఆళ్ళ శేషవర్ధన్ రెడ్డి, మరో కుమారుడు రాజకీయ నేత అంజిరెడ్డి, కుమార్తె బి రెడ్డి సంధ్య ఉన్నారు. ఈయన రెండో కోడలు నిరీషారెడ్డి ప్రస్తుతం ఖమ్మం నగర 21 డివిజన్ కార్పొరేటర్ గా ఉన్నారు. యువకునిగా జనతా పార్టీతో రాజకీయ అరంగేట్రం చేసిన వెంకటరెడ్డి తదనంతర కాలంలో సిపిఎం పార్టీలో సుదీర్ఘకాలం పని చేశారు. రైతు సంఘంలో క్రియాశీలకంగా వ్యవహరించారు. పాత దంసలాపురం పంచాయతీలో కమ్యూనిస్టు పార్టీలో పనిచేస్తూ ప్రజా సమస్యలపై అనేక ప్రజా ఉద్యమాలు నడిపారు. పేద ప్రజల ఇండ్ల స్థలాల కోసం తన సొంత ఆస్తి ఎంతో విలువైన ఖమ్మం కి సమీపంలో ఉన్న 5 ఎకరాల వ్యవసాయ భూమిని నామమాత్రపు ప్రభుత్వ ధరకు అప్పగించారు. ఓ సంవత్సరం ధంసలాపురం పురం కొత్త కాలనీలో తీవ్రనీటి ఎద్దడి ఏర్పడినప్పుడు తన సొంత వ్యవసాయ బావి నుంచి మోటారును సొంత నిధులతో ఏర్పాటు చేసి ప్రజల దాహార్తి తీర్చారు. ఆయన మృతి పట్ల పలువురు రాజకీయ, రాజకీయతర ప్రముఖులు సంతాపం ప్రకటించారు. కాగా అంత్యక్రియలు సాయంత్రం అగ్రహారంలోని ఆయన సొంత వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బిఆర్ ఎస్, సిపిఎం, సిపిఐ, బిజేపి, టిడిపి తదతర పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు




ఏన్కూర్, నేటి శుభోదయ::మండల పరిధిలోని తిమ్మారావుపేట గ్రామానికి చెందిన ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోత్ లచ్చి రామ్ నాయక్ హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా లచ్చిరాం నాయక్ మాట్లాడుతూ.... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం ఎంతో కృషి చేశారని, చేసిన కృషిని ఎలా కట్ట లేనిదని , ఈనాటి పరిపాలనలో ఓటు హక్కు ఒక ఆయుధంగా అందించిన మహానుభావుడ ని ఆయన గుర్తు చేశారు. ఈనాటి యువతరం అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ దాసరి రమేష్, తిమ్మారావుపేట సర్పంచ్ సుమలత, ఉప సర్పంచ్ గొంది శ్రీను, ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పార్కింగ్ సదుపాయం లేని డెలివరీ కంపెనీలు

**డెలివరీ కంపెనీ తరలించాలని కాలనీవాసుల ఆందోళన**



మేడిపల్లి,నేటిశుభోదయ: మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ 10 పరిధిలోని శంకర్ నగర్ బండి గార్డెన్ సమీపంలో ఉన్న ప్రముఖ జెప్టో డెలివరీ కంపెనీని ఇక్కడి నుంచి తరలించాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. సోమవారం పలువురు కాలనీవాసులు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శంకర్ నగర్ లో పూర్తిగా నివాస గృహాలు ఉంటాయని పదుల సంఖ్యలో పాఠశాలలు సైతం ఉన్నాయని, కానీ ఇక్కడ అపార్ట్మెంట్ నిర్మించిన ఓ బిల్డర్ పార్కింగుకు కేటాయించాల్సిన స్థలాన్ని జప్టో సంస్థకు అద్దెకు ఇచ్చాడని తెలిపారు. పార్కింగ్ సదుపాయం లేని బిల్డింగులు ఓ కార్పొరేటర్ సంస్థకు కిరాయికి ఇవ్వడం బిల్డర్ కు ఎంతవరకు సమంజసం అని అన్నారు. డెలివరీ సంస్థ కార్యకలాపాల కోసం ప్రతిరోజు వందల సంఖ్యలో ద్విచక్ర వాహనాలు రోడ్డుపై విచ్చలవిడిగా పార్కింగ్ చేయడంతో పాటు పలువురు మద్యం సేవించి రావడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయం పై సంస్థ ప్రతినిధులు సదరు బిల్డర్ తో మాట్లాడే ప్రయత్నం చేస్తే తమపై ఎదురుదాడి చేసి గాయపరిచారని ఆరోపించారు. పోలీసులు మున్సిపల్ అధికారులు ఈ వ్యవహారంపై విచారణ చేసి సదరు డెలివరీ సంస్థను అక్కడి నుండి తరలించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తుంగతుర్తి రవి, సీనియర్ నాయకులు అంజిరెడ్డి, కాలనీవాసులు వెంకటరెడ్డి, శేషగిరిరావు, జలంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.డెలివరీ కంపెనీ తరలించాలని వాసుల ఆందోళన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని శంకర్ నగర్ లోని బండి గార్డెన్ సమీపంలో ఉన్న ప్రముఖ జెప్టో డెలివరీ కంపెనీని ఇక్కడి నుంచి తరలించాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు.


Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## జగద్గిరిగుట్ట (శామీర్ పేట )
## గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు ప్రారంభం




శామీర్‌పేట, ఏప్రిల్ 13: టిజిఎస్‌డబ్ల్యుఆర్‌డిసి జగద్గిరిగుట్ట (శామీర్ పేట )కళాశాలలో 202627 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ డా. ఇష్రత్ తెలిపారు. మహిళా విద్యార్థుల కోసం బి.కామ్, బి.ఎస్‌సి కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించిన మహిళా విద్యార్థులు మెరిట్ ఆధారంగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన వారికి ప్రాధాన్యత ఇస్తామని వివరించారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాలకు రూ.2 లక్షలు మించకూడదని స్పష్టం చేశారు.ఇటీవల జారీ చేసిన కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని, దోస్త్ ద్వారా నమోదు తప్పనిసరి అని పేర్కొన్నారు. ఈ నెల 23 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని, మరిన్ని వివరాలకు కళాశాల కార్యాలయం లేదా ఫోన్ 9640373203 ద్వారా సంప్రదించవచ్చని సూచించారు.

## వివిధ శుభకార్యాలలో
## పాల్గొన్న మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్



నేటిశుభోదయ: తలకొండపల్లి తలకొండపల్లి మండల ఎక్స్ రోడ్ సమీపంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో జరిగిన వెల్జాల్ గ్రామ వాస్తవ్యులు తోకల కృష్ణవేణి,మోహన్ రెడ్డి,కుమారుడు శివ కిషోర్ రెడ్డి, శ్రేయ రెడ్డి ల వివాహ రిసెప్షన్..హాజరైన తలకొండపల్లి మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ అనంతరం వెల్జాల్ గ్రామ కటికేల చెన్నయ్య యాదవ్ నూతన గృహప్రవేశం కూతుర్ల పుట్టు పంచ లా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో వైస్ చైర్మన్ కూన రవికుమార్,ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మి విజయ్ కుమార్,వార్డ్ మెంబర్ శేఖర్ యాదవ్,నరేందర్ గౌడ్, శేఖర్ గుప్తా తిరుపతి రెడ్డి, అంజి రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శులు శరత్ కుమార్,ప్రవీణ్ కుమార్,,శ్రీకాంత్ యాదవ్, మహేష్, జగన్ తదితరులు

## మంథని లో శ్రీపాద రావు కాంస్య విగ్రహ ఆవిష్కరణ



మంథని, ఏప్రిల్-13, నేటి శుభోదయ:మంథని పట్టణం లోని శ్రీపాద కాలనీలో గోవిందుల రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీపాద రావు కాంస్య విగ్రహాన్ని ముఖ్య అతిథులుగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణరావు,ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. నాయకులు మాట్లాడుతూ శ్రీపాదరావును స్మరించుకుంటూ వారు చేసినటువంటి సేవలను కొనియాడారు. శ్రీపాదరావు తనయులు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు వారి ఆశ సాధనలో ఎల్లప్పుడూ ముందుంటు ఈ మంథని ప్రాంత అభివృద్ధి కోసం వారు కృషి చేస్తున్నారని రాష్ట్రంలోని అత్యధిక నిధులు తీసుకురావడంలో శ్రీధర్ బాబు ముఖ్య పాత్ర పోషిస్తున్నారని విజయ రమణారావు అన్నారు.దుద్దిల్ల శ్రీపాద రావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఎంతో హుందాతనానికి, విలువలకి మారుపేరుగా నిలిచారనీ అన్నారు.ఆయన 1999, ఏప్రిల్ 13న నక్సలైట్ల తూటాలకు బలయ్యారు. ఈ రోజున ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వర్ధంతి కార్యక్రమాలను జరపాలని తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, శ్రీపాద రావు గారి అభిమానులు, అన్ని అనుమతి సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ముత్తారంలో ఘనంగా శ్రీపాదరావు వర్ధంతి వేడుకలు

**వర్ధంతి పురస్కరించుకొని ఈనెల3,4తేదీల్లో కంటి వైద్య శిబిరం ఏర్పాటు**

**శిబిరంలో శస్త్ర చికిత్స చేయించుకున్న వందలాదిమందికి కళ్ళజోళ్ళు పంపిణీ**

**కళ్ళజోళ్ళ పంపిణీ చేసిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**



ముత్తారం:నేటి శుభోదయ-13: మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీపాదరావు వర్ధంతి వేడుకలు ముత్తారం మండలంలో ఘనంగా నిర్వహించారు.వర్ధంతిని పురస్కరించుకుని నిర్వహించిన సేవా కార్యక్రమాలు ముత్తారం మండలంలో విశేష స్పందన పొందాయి.ఈ నెల 3, 4 తేదీల్లో ముత్తారం ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం ద్వారా వేలాది మంది ప్రజలు లబ్ధి పొందగా,అందులో ఎంపికైన వారికి సోమవారం కళ్లజోళ్ల పంపిణీ కార్యక్రమం ముత్తారంలోని వెంకటలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్,పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రమణారావు ముఖ్య అతిథులుగా హాజరై కేశనపల్లి గ్రామంలోని శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకున్న వారిలో కళ్లజోడు అవసరమైన వారు,అలాగే కంటి ఆపరేషన్లు విజయవంతంగా పూర్తిచేసుకున్న మొత్తం 1300 మందికి కళ్లజోళ్లు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సమస్యలు గుర్తించి వెంటనే పరిష్కరించేందుకు ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. దుద్దిళ్ల శ్రీపాదరావు ప్రజాసేవా తత్వాన్ని కొనసాగిస్తూ ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు.కంటి వైద్య శిబిరంలో నిపుణులైన వైద్యులు ఆధునిక పరికరాలతో పరీక్షలు నిర్వహించి,అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయడం విశేషం.ముఖ్యంగా వృద్ధులు, పేద కుటుంబాలకు చెందిన వారు ఈ శిబిరం ద్వారా పెద్ద ఎత్తున లబ్ధి పొందారు.కంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారికి ఇది వరంగా మారిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.ప్రజలు ఈ కార్యక్రమంపై హర్షం వ్యక్తం చేస్తూ,భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం,మండల అధ్యక్షుడు దొడ్ల బాలాజీ,రామగుండం మేయర్ మహంకాళి స్వామి,మంథని మేయర్ ఒడ్నాల శ్రీనివాస్,స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు, సర్పంచులు,యూత్ నాయకులు,వైద్యులు,సేవా సంస్థల ప్రతినిధులు,కార్యకర్తలు,అధిక సంఖ్యలో మండల ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సమిష్టిగా కృషి చేద్దాం

**కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపు**

**ఊరూరా అరైవ్ అలైవ్ గ్రామ సభలు**





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 13 నేటి శుభోదయ :రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో సర్పంచ్ ల అధ్యక్షతన అరైవ్ అలైవ్ కార్యక్రమం అమలుపై గ్రామ సభలు నిర్వహించారు.ఇందులో భాగంగానే ఆర్మూర్ మండలం పిప్రి గ్రామంలో జరిగిన గ్రామ సభలో జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేసేలా కలెక్టర్ సమక్షంలో అంగన్వాడి కార్యకర్త,ఆశా వర్కర్,ఇతర గ్రామ పెద్దలతో కూడిన తొమ్మిది మంది సభ్యులు గల రోడ్ సేఫ్టీ కమిటీని ఎన్నుకున్నారు.రోడ్డు ప్రమాదాలను నిలువరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....మన దేశంలో,రాష్ట్రంలో లెక్కకు మిక్కిలి రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడం వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని,ఫలితంగా అనేక కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రమాదాలకు నియంత్రించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,డీజీపీ స్థాయి అత్యున్నత అధికారులు ప్రజల్లో అవగాహనను పెంపొందిస్తూ వారిని భాగస్వాములు చేసేందుకు అరైవ్ అలైవ్ పేరిట కార్యక్రమాలను అమలు చేస్తున్నారని చెప్పారు.ఈ కార్యక్రమాల ఔన్నత్యాన్ని గుర్తిస్తూ ప్రతి ఒక్కరూ భాగస్వాములై,రోడ్డు ప్రమాదాల నియంత్రణకు తమవంతు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.హెల్మెట్ ను భారంగా భావించకూడదని,ప్రమాద సమయాలలో ప్రాణాలను రక్షించే శిరస్త్రాణంను ద్విచక్ర వాహనదారులు తప్పక ధరించాలని,కార్లలో ప్రయాణించే వారు విధిగా సీట్ బెల్టు ధరించాలని హితవు పలికారు.ట్రాఫిక్ నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ,రాంగ్ సైడ్ డ్రైవింగ్,మద్యం సేవించి వాహనం నడపడం వంటివి చేయకూడదని సూచించారు.ఈ విషయాలపై వాట్సప్ గ్రూప్ ను ఏర్పాటు చేసుకుని విస్తృత స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని గ్రామ పెద్దలకు మార్గనిర్దేశం చేశారు.కాగా రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయాలలో క్షతగాత్రులకు తక్షణ సహాయం అందించేందుకు చొరవ చూపాలని అన్నారు.ఈ తరహా చొరవ చూపిన వారికి ప్రభుత్వం రహ్-వీర్ కింద 25 వేల రూపాయల ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందజేస్తుందని తెలిపారు.క్షతగాత్రులకు సహాయపడితే ఏమైనా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందేమోననే అపోహలను విడనాడి,విలువైన నిండు ప్రాణాలను కాపాడేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా గ్రామ సభలో పలు తీర్మానాలు చేశారు.వచ్చే నెల మే 1వ తేదీ నుండి గ్రామంలో ప్లాస్టిక్ వాడకాన్ని విడనాడాలని,గంజాయి,మత్తు పదార్థాలను విక్రయించే వారి సమాచారాన్ని అందించిన వారికి తగిన పారితోషికం అందిస్తూ వారి పేర్లను గోప్యంగా ఉంచాలని,గ్రామంలో ప్రతి ఒక్కరు తప్పక హెల్మెట్ ధరించాలని,రోడ్లపై ధాన్యం ఆరబెట్టకుండా రైతులకు అవగాహన కల్పించాలని,శబ్ద కాలుష్యాన్ని కలిగించే డీ.జేలను నిషేధించాలని ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు.ఈ గ్రామ సభకు సర్పంచ్ కిరణ్ అధ్యక్షత వహించగా,డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ దుర్గాప్రమీల,జిల్లా రవాణా శాఖ అధికారి ఉమామహేశ్వర రావు,ఎంపీడీఓ శివాజీ,తహసిల్దార్ సత్యనారాయణ,ఎం.పీ.ఓ శ్రీనివాస్,ఆర్మూర్ ఎస్.హెచ్.ఓ సత్యనారాయణ,ఎం.వీ.ఐ రాహుల్ కుమార్,పంచాయతీ కార్యదర్శి మురళి,గ్రామస్థులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత, సురక్షితమైనా ప్రయాణం ప్రతి ఒక్కరి బాధ్యత

**: పోలీస్ కమిషనర్ సునీల్ దత్**




ఖమ్మం, నేటి శుభోదయ ::: రోడ్డు భద్రత, సురక్షితమైనా ప్రయాణం అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకున్నప్పుడే రోడ్డు ప్రమాదాలు నియంత్రణలో ఉంటాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. రోడ్డు ప్రమాదాల కారణంగా జరుగుతున్న ప్రాణనష్టాన్ని తగ్గించి, ప్రతి ప్రయాణికుడు సురక్షితంగా గమ్యానికి చేరాలనే ఉద్దేశంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 'అరైవ్ అలైవ్' అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజలను సమాయత్వం చేసేందుకు ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ విభాగాలు చెందిన అధికారులు ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజల భాగస్వామ్యంతో ఖమ్మం రూరల్ మండలం, వరంగల్ క్రాస్ రోడ్డులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గణాంకాలను పరిశీలిస్తే, ఎక్కువ శాతం ప్రమాదాలు మానవ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, హెల్మెట్, సీటుబెల్ట్ వాడకంలో అలసత్వం వంటి కారణాలే ప్రమాదాలకు ప్రధాన కారణాలన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు అవగాహన అత్యంత అవసరమని భావించి 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని రూపొందించారని చెప్పారు. గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాలు, జాతీయ రహదారులు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, ఆసుపత్రులు, పరిశ్రమలు, మార్కెట్ ప్రాంతాలు, దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు, ఫంక్షన్ హాళ్లు వంటి చోట్ల ప్రజలను నేరుగా కలుసుకుని అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ద్విచక్ర వాహనాలు డ్రైవింగ్ చేసే వారితో పాటు వెనుక కూర్చునే వారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. కార్లు, ఇతర నాలుగు చక్రాల వాహనాలు డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరూ సీట్ బెల్టులు ధరించాలన్నారు. ఎడమ వైపు నుండి ఓవర్‌టేక్ చేయడం నిబంధన విరుద్ధమని, ఓవర్‌టేక్ కేవలం కుడి వైపు నుండి మాత్రమే చేయాలన్నారు. భారీ వాహనాలు, నెమ్మదిగా వెళ్లే వాహనాలు ఎడమ వైపున, మిగిలినవి కుడి వైపున నడపాలన్నారు. ప్రధాన రహదారులపై పార్కింగ్ చేయరాదన్నారు. పార్కింగ్ లైట్లు లేకుండా పార్కింగ్ చేయరాదన్నారు. వాహనాలపై రేడియస్ స్టిక్కర్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. రక్షణాత్మక డ్రైవింగ్ దృష్టి పెట్టాలని, అప్రమత్తంగా, సురక్షితంగా ఉండటం చాల కీలకమని పేర్కొన్నారు. సురక్షితంగా రోడ్డు దాటడం కోసం పాఠశాలలు, పార్కుల దగ్గర రోడ్లపై "నెమ్మదిగా నడపండి" అనే సైన్ బోర్డులను గమనించాలని సూచించారు.కార్యక్రమంలో రూరల్ ఇన్స్పెక్టర్ రాజు, విద్యుత్ శాఖ (ఏఈ) కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## అరైవ్ అలైవ్ నినాదంతో అత్వెల్లి గ్రామంలో
## రోడ్డు భద్రత, మత్తు పదార్థాల నివారణపై అవగాహన కార్యక్రమం



వికారాబాద్ ఏప్రిల్ 13 నేటి శుభోదయ : వికారాబాద్ జిల్లాలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వికారాబాద్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో వికారాబాద్ మండలం అత్వెల్లి గ్రామంలో రోడ్డు భద్రత మరియు మత్తు పదార్థాల నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజల్లో భద్రతపై చైతన్యం కల్పించాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారి స్నేహ మెహ్రా, అదనపు కలెక్టర్ ఉమాశంకర్, సమాచార హక్కు సభ్యుడు జాఫర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు చాపల శ్రీనివాస్ ముదిరాజ్, మాజీ జిల్లా పరిషత్ సభ్యులు మహిపాల్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ మనకు లభించిన జీవితం ఎంతో విలువైనదని, నిర్లక్ష్యంతో జరిగే రోడ్డు ప్రమాదాల వల్ల జీవితాలు అర్ధాంతరంగా ముగియకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా యువత మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, దాంతో కుటుంబాలు తీవ్ర విషాదంలో మిగులుతున్నాయని చెప్పారు. కుటుంబ సభ్యుల భద్రత కోసం మహిళలు తమ భర్తలకు, పిల్లలకు రోడ్డు భద్రత గురించి తప్పనిసరిగా అవగాహన



కల్పించాలని పిలుపునిచ్చారు.ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ పెట్టుకోవడం మరియు రహదారి నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని వివరించారు. గత పదేళ్లలో వికారాబాద్ నియోజకవర్గంలో రహదారులు అధ్వాన్నంగా ఉన్నాయని, ఇప్పుడు ఆ పరిస్థితిని మార్చేందుకు సుమారు ఆరు వందల కోట్ల రూపాయలతో రహదారి పనులు చేపట్టి అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమం ద్వారా గ్రామస్తుల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెరిగి, మత్తు పదార్థాల వినియోగాన్ని తగ్గించాలనే సంకల్పం వ్యక్తమైంది.

## పేకాట స్థావరం పై సిసిఎస్ టీం దాడి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 13 నేటి శుభోదయ :నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు సిసిఎస్ ఏసీపీ మస్తాన్ వలీ ఆధ్వర్యంలో సిసిఎస్ సిబ్బందిసోమవారం ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెర్కెట్ లో గల తిరుమల గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నమ్మదగిన సమాచారం ప్రకారం పేకాట ఆడుతున్నారు అని పేకాట స్థావరం పై రైడ్ చేసి 6 గురు పేకాట రాయుళ్ళను,3 కార్లను,6సెల్ ఫోన్ లను,నగదు1,17,940/-రూపాయలను స్వాధీనం చేసుకొని తదుపరి చర్య నిమిత్తం ఆర్మూర్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ కి అప్పగించారు.

## మండల స్థాయి గ్రామసభను విజయవంతం చేయాలి

**మండల పరిషత్ అభివృద్ధి అధికారి సురేష్**


ముత్తారం:నేటి శుభోదయ-13: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మండల స్థాయిలో గ్రామసభ 16ఏప్రిల్2026 రోజున ముత్తారం మండల కేంద్రంలోని వెంకటలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరుపబడునని మండల అభివృద్ధి అధికారి సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి అన్ని గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచ్లు,వార్డ్ మెంబర్లు,ప్రజాప్రతినిధులు,పంచాయతీ కార్యదర్శులు అధిక సంఖ్యలో ప్రజలు హాజరుకావాలని వారు కోరారు.

## ప్రజావాణికి 124 ఫిర్యాదులు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 13 నేటి శుభోదయ ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 124 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో పాటు సబ్ కలెక్టర్ వికాస్ మహతో,జెడ్పీ సీఈఓ సాయాగౌడ్,డీఆర్డీఓ సాయన్నలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 13 నేటి శుభోదయ :ఆర్మూర్ పట్టణంలోని రాంమందిర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు మామిడిపల్లిలో గల సెయింట్ పాల్స్ హైస్కూల్ లో కొనసాగుతున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం తనిఖీ చేశారు.పరీక్షల నిర్వహణ తీరును, అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థులు హాజరు గురించి ఆరా తీయగా ,రెండు కేంద్రాలలోనూ పూర్తి స్థాయిలో హాజరు అయ్యారని నిర్వాహకులు



తెలిపారు.నిబంధనలకు అనుగుణంగానే నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా స్ట్రాంగ్ రూం నుండి ఎన్ని గంటలకు ప్రశ్న పత్రాలు కేంద్రానికి చేరుకున్నాయి,ఆ సమయంలో పోలీస్ ఎస్కార్ట్ ఉందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.
తాగునీటి వసతి,ప్రథమ చికిత్స అందుబాటులో ఉందా లేదా అని గమనించారు.కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ సత్యనారాయణ ఉన్నారు.

# బిఆర్ఎస్ కు గుడ్ బై..

### కాంగ్రెస్ కు జై కొట్టిన టేకుల పల్లి గ్రామపంచాయతీ .ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమక్షంలో టేకులపల్లి గ్రామ సర్పంచ్ పత్తి శ్రీశైలం తదితరుల చేరిక



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 13: షాద్నగర్ నియోజకవర్గం పరిధిలో నీ పలు మండలాలలో టిఆర్ఎస్ ని వేడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న గ్రామాల ప్రజలు ఈరోజు కొందుర్గు మండలం టేకులపల్లి గ్రామ సర్పంచ్ పత్తి శ్రీశైలం మరియు డిప్యూటీ సర్పంచ్ వార్డ్ మెంబర్లు కాంగ్రెస్ పార్టీ లో సోమవారం పెద్ద ఎత్తున చేరారు. షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ సమక్షంలో ఆయన స్వగృహంలో సర్పంచ్ పత్తి శ్రీశైలం, డిప్యూటీ సర్పంచ్ వార్డు సభ్యులు తదితరులు టిఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం అధికార పార్టీతో జత కట్టినట్లు సర్పంచ్ పేర్కొంటున్నారు. పార్టీలో చేరిన వారు స్థానిక ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కండువాలతో వారిని సన్మానించి పార్టీలోకి స్వాగతం పలికారు. గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిపై పూర్తి దృష్టిని సాధించిందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీపై భరోసాతో పెద్ద ఎత్తున సర్పంచులు అనేక గ్రామాలలో తమ పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపుతుండడం శుభ పరిణామం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, పార్లమెంటరీ యువ నాయకుడు పురుషోత్తం రెడ్డి తదితరులు ఉన్నారు..

## నూతన జెట్టింగ్ మెషిన్ ను ప్రారంభించిన

### మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్



షాద్నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 13: షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మున్సిపల్ సంఘం నూతనంగా కొనుగోలు చేసిన జెట్టింగ్ మెషిన్ ను కొత్తూరు మునిసిపల్ కార్యాలయం వద్ద మునిసిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ వాహనానికి ప్రత్యేక పూజలు జరిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ..డ్రైనేజి సమస్య పరిష్కారం కానప్పుడు పారిశుధ్య కార్మికులు ఈ జెట్టింగ్ యంత్రాన్ని ఉపయోగించి సమస్యను పరిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ ఎన్ బాలాజీ,కౌన్సిలర్ లు పి.మాధవి గోపాల్,సి చంద్రకళ రాజేందర్,కోస్గి శ్రీనివాస్,పి సోమ్లా నాయక్,జె అనిత శ్రీనివాస్,కే జయమ్మ జనార్దన్,జె కరుణ సుదర్శన్ గౌడ్,బి ప్రసన్నలత యాదయ్య, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన పిల్లల్ని సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పజెప్పిన గూడూరు గ్రామస్తులు

### మానవత్వం చాటుకున్న వార్డు సభ్యులు

### మీసాల స్వప్న సదానందం జర్నలిస్ట్ మైలారం సుబ్రహ్మణ్యం,



షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి,ఏప్రిల్ 13:మానవత్వం ఇంకా జీవించి ఉందని నిరూపించిన ఘటన గూడూరు గ్రామంలో చోటుచేసుకుంది పరిసర ప్రాంతంలో తప్పిపోయిన ఇద్దరు చిన్నారులను గమనించిన స్థానిక గ్రామస్తులు చాకచక్యంగా వ్యవహరించి వారి తల్లిదండ్రులను గుర్తించి సురక్షితంగా అప్పగించారు వివరాల్లోకి వెళితే కుమ్మరిగూడ పరిసర పార్క్ ప్రాంతంలో ఆడుకుంటూ తప్పిపోయి గూడూరు గ్రామ శివారులో దారి తప్పిన ఇద్దరు చిన్నారులు గమ్యస్థానం తెలియక ఆందోళనకు గురయ్యారు దీనిని గమనించిన గ్రామస్తులు వెంటనే వారిని ఆప్యాయంగా పలకరించి పిల్లల వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేశారు అనంతరం సమీప ప్రాంతాల్లో పిల్లల తల్లిదండ్రులను గుర్తించారు గ్రామస్తుల సమన్వయంతో కొత్తూరు పెట్రోలియం పోలీసులు ఆధ్వర్యంలో చిన్నారులను సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పజెప్పడంతో కథ సుఖాంతం అయింది కుటుంబ సభ్యులు గ్రామస్తుల సేవాభావాన్ని కొనియాడుతూ వారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ ఘటన గ్రామంలో మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది చిన్నపిల్లలు ఎక్కడికైనా వెళ్లేటప్పుడు తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని పిల్లలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ అవసరమని స్థానికులు సూచించారు ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ప్రవీణ్,శ్రీఅంజన్ వార్డు సభ్యులు అరవింద్ గౌడ్,చిన్నపిల్లల తండ్రి రాజు, కారబర్ రాజు,మొఈలి సాబ్,పాషా, గ్రామస్తులు తదితరులు ఉన్నారు

## సామాజిక అభివృద్ధికి మహిళల ఆర్థిక స్వావలంబన చాలా కీలకం అని విధాతా సొసైటీ అధ్యక్షురాలు శ్రీలత




వనస్థలిపురం,ఏప్రిల్ 13(నేటి శుభోదయ):సామాజిక అభివృద్ధికి మహిళల ఆర్థిక స్వావలంబన చాలా కీలకం అని విధాతా సొసైటీ అధ్యక్షురాలు శ్రీలత తెలిపారు. సోమవారం విధాతా సొసైటీ ఆధ్వర్యంలో స్వయం సహాయ బృందాల అవగాహన కార్యక్రమం సామాజిక అభివృద్ధికి మహిళల ఆర్థిక స్వావలంబన చాలా కీలకం. ఈ నేపథ్యంలో విధాతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వనస్థలిపురం ఎన్.జి.ఓస్ కాలనీలో స్వయం సహాయ బృందాల అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా మహిళలకు ఎస్ఎస్ జీల ప్రాధాన్యత,ఉపయోగాలు, వాటి ద్వారా అందుకునే లాభాలపై వివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బాగంగా నాఎ+ల నిర్మాణ విధానం,సభ్యుల బాధ్యతలు,హక్కులు,బ్యాంకుల ద్వారా రుణాల సదుపాయాలు,వ్యాపార ప్రారంభానికి సూచనలు,ప్రభుత్వం అందించే పథకాలపై వివరాలు,నాయకత్వ నైపుణ్యాల అభివృద్ధి మొదలైన అంశాల మీద అవగాహన కల్పించడం జరిగింది. దీనిలో 40 మందికి పైగా మహిళలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం విధాత స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షురాలు శ్రీలత నేతృత్వంలో నిర్వహించడం జరిగిందన్నారు. మరిన్ని వివరాలు లేదా పాల్గొనడానికి..9542366556 నంబర్లో సంప్రదించగలరు.

## కోట్లాది మంది మహిళల ఆకాంక్షను నేరవెర్చే దిశగా ప్రధాని నరేంద్రమోడి ప్రభుత్వం

### పార్లమెంట్ లో ఆమోదానికి ముసాయిదా బిల్లు సిద్ధం పట్ల బీజేపీ రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి మేకల వనిత రెడ్డి హర్షం



బుద్వేల్ ,ఏప్రిల్ 13( నేటి శుభోదయ ప్రతినిధి ) : కేంద్ర ప్రభుత్వం లోక్ సభలో ప్రస్తుతం ఉన్న 543 స్థానాలను 816కు పెంచే ముసా యిదా బిల్లును సిద్ధం చేయడంతో పాటు మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల కల్పనలో భాగంగా పార్ల మెంట్ లో 273 స్థానాలు మహిళలకు దక్క నుండడం శుభపరిణామం అని రంగారెడ్డి జిల్లా బీజేపీ రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి మేకల వనిత రెడ్డి అన్నారు. నారీ శక్తివందన్ అదినియమ్ చట్టాన్ని 2029లోపు శాసనసభ ఎన్నికలు జరుగనున్న అన్ని రాష్ట్రాల్లో అమలులోకి తీసుకురావాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడి కృతనిశ్చయంతో ఉండడం హర్షనీయమని ఆమె తెలిపారు. అందుకోసం పార్లమెంట్లో ఈనెల 16,17,18వ తేదీల్లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. మహిళలు అభివృద్ధి సాధించినప్పుడే సమాజం పురోగమిస్తుందని, దేశంలోని జనాభాలో సగభాగం ఉన్న మహిళలు శాస్త్ర,సాంకే తిక,పారిశ్రామిక, క్రీడలు, రక్షణ,సంగీత,లలిత కళల రంగాల్లో సాధిస్తున్న విజయాలు కీర్తి పతాకాన్ని ఎగురవేస్తున్నాయని చెప్పారు. కోట్లాది మంది మహిళల ఆకాంక్షకు నరేం ద్రమోడి నేరవేర్చేందవుకు తీసుకున్న నిర్ణయం అభినందనీయమని వనితారెడ్డి అన్నారు. బిజెపి ప్రభుత్వహయాం లో గత 2023లో నారీ శక్తివం దన్ అదినయమ్ చట్టం పార్ల మెంట్లో ఆమోదం పొందడం జరిగిందని, ఈ చారిత్రాత్మక సమావేశంలో మహిళమణుల కోసం నరేంద్రమోడి చేపడు తున్న బృహత్కార్యానికి జాతీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టు కోవడంతో పాటు రాజ్యాంగ స్ఫూర్తిని గౌరవించే విధంగా పార్టీలకు అతీతంగా ప్రతిఒక్కరు మద్దత్తు పలకాలని ఆమె కోరారు.

## డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 136వ జయంతికి ముస్తాబు

## హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్




శేర్లింగంపల్లి,ఏప్రిల్ 13(నేటి శుభోదయ):బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు14 తేదీ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 136వ జయంతి పురస్కరించుకొని ఒక రోజు ముందు శేరిలింగంపల్లి అసెంబ్లీ,హాఫీజ్ పేట్ డివిజన్,హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో చందానగర్ లోని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మియాపూర్ సర్కిల్ కార్యాలయం రోడ్డు వద్ద ఉన్న భారత రాజ్యాంగ స్ఫూర్తి ప్రదాత,భారతరత్న శ్రీ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని,పరిసరాల్లో శుభ్రపరచి నివాళు లర్పించడం జరిగింది,ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అజిత్ కుమార్ సేనాపతి,రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ గీతా సెల్ కన్వీనర్ రవి గౌడ్,హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షులు శ్రీధర్ రావు,బీజేపీ నాయకులు పవన్ కుమార్,పి శ్రీనివాస్,రామ్మోహన్,బీజేవైఎం డివిజన్ ప్రధాన కార్యదర్శి బాలరాజు,బీజేపీ నాయకులు శివ,రాజేష్,లోకేష్,కిరణ్,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను 'అంగన్‌వాడీ'ల్లో చేర్పించాలి

### మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు బాల్యంపై 'ప్రైవేట్' భారం వేయొద్దు

### మక్తగూడలో ఘనంగా అంగన్వాడి కేంద్రాలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 13 :అంగన్‌వాడీ సెంటర్లలో రెండున్నరేళ్ల పిల్లలను చేర్పించేలా తల్లిదండ్రులు అధికారులకు సహకరించాలని మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు అన్నారు. సోమవారం కొత్తూరు మండలంలోని మక్తగూడ అంగన్వాడి కేంద్రంలో సూపర్వైజర్ రేవతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ గోకుల శ్రీరాములు హాజరై ప్రీస్కూల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మూడేళ్లలోపు చిన్నారులను అంగన్‌వాడీలకు పంపించాలని, చిన్నారుల మానసిక, వ్యక్తిత్వ వికాసం వృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాములు గౌడ్,సెక్రటరీ రవళి, వార్డ్ సభ్యులు బోకుల రాజు, బీటెక్ రాందాస్,చందర్,కృష్ణ, రజిత,లావణ్య,యశోద, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం సత్యం,ఆశా వర్కర్లు జయమ్మ, అంగన్వాడీ టీచర్ రెజీనా,శ్రీదేవి, నాట్కో సూపర్వైజర్ జ్యోతి, నాట్కో టీచర్ అరుణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలి

### : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి - పెండింగ్ పనులను తక్షణమే పూర్తి చేయాలి

### - శాఖల మధ్య సమన్వయంతో సమస్యల పరిష్కారం



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలో పరిపాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించి ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో పరిపాలన అంశాలపై జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ శాఖల మధ్య సమన్వయం కీలకమని, ప్రతి సోమవారం ఇంటర్ డిపార్ట్‌మెంట్ కోఆర్డినేషన్ సమస్యలను చర్చించి పరిష్కరించుకోవాలని సూచించారు. వైరా ప్రాంతంలో గ్రావెల్ ఫిల్లింగ్‌కు అవసరమైన అనుమతుల విషయంలో గనుల శాఖ (ఏడి మైన్స్) పరిశీలించి వెంటనే అనుమతులు ఇవ్వాలని ఆదేశించారు. అన్ని జిల్లా అధికారులు తమ శాఖలకు సంబంధించిన పెండింగ్ ఫైళ్లను ఈ-ఆఫీస్ ద్వారానే త్వరితగతిన క్లియర్ చేయాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కట్టుబడి పనిచేయాలని, ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. పంటల కొనుగోలు కోసం వినియోగించే వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేయాలని, దీని కోసం అవసరమైన నిధులు మంజూరు చేశామని కలెక్టర్ తెలిపారు. జిపిఎస్ ట్రాకింగ్ విజయవంతమైతే భవిష్యత్తులో ట్రక్ షీట్ కూడా ఆన్ లైన్ లో జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ లో మన ఖమ్మం జిల్లా ముందు వరుసలో ఉందని, ఇప్పటి వరకు 3040 మంది బాలికలకు మనం హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ వేశామని, దీనికి కృషి చేసిన వైద్య అధికారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. 3040 మంది బాలికలకు వ్యాక్సిన్ అందించామని, ఇది సురక్షితమైనది అని 100 శాతం బాలికలందరికి వ్యాక్సినేషన్ చేయాలని అన్నారు. ఎండాకాలంలో త్రాగునీటికి జిల్లాలో ఎక్కడ ఇబ్బందులు రాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహరాజ్ దేవాలయంలో ప్రత్యేక పూజలు,



షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 13:రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం మల్లాపూర్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని గుడి తండాలో ఉన్న దుర్గా మాత సేవాలాల్ మహరాజ్ దేవాలయంలో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అమ్మవారి ఆలయంలో సంప్రదాయ పద్ధతుల్లో పూజలు చేసి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దర్శనం పొందారు ఈ కార్యక్రమంలో భాగంగా సేవాలాల్ మహరాజ్ మరియు దుర్గా మాతకు మాల ధరించడం (దీక్ష) నిర్వహించారు భక్తులు ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రార్థనలు చేస్తూ గ్రామ శ్రేయస్సు కోసం ప్రార్థించారు ఈ కార్యక్రమంలో గుడి పూజారి పాండు నాయక్,మాజీ ఎంపీటీసీ రాధాలక్ష్మన్, ఉప సర్పంచ్ శంకర్ నాయక్,రమావత్ నర్సింహా,ఆంగోత్ నర్సింహా,రమావత్ మోహన్ మరియు ఇతర స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 11 ప్రకారం ఈఎస్ఐ,ఈపీఎఫ్,వేతనాలు చెల్లించాలి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 13 నేటి శుభోదయ :సోమవారం టీవీఏఈ జెఎసి రాష్ట్ర నాయకత్వం తెలంగాణ రాష్ట్రంలో ప్రతి జిల్లాలో ప్రతి విద్యుత్ డివిజన్లో 6 వ రోజు సమ్మె జరుగుతుంది. పిలుపు మేరకు నిజామాబాద్ సర్కిల్ ఆఫీస్ ముందు సోమవారం డిచ్పల్లి డివిజన్,నిజామాబాద్ డివిజన్,ట్రాన్స్కో ఆర్టిజన్ కార్మికులు వందల సంఖ్యలో సమ్మెలో పాల్గొన్నారు. ఈ సమ్మె ముఖ్య ఉద్దేశం ఒకే సంస్థలో ఒకే రూల్,చదువును బట్టి కన్వర్షన్ చేయాలి. పీస్రేట్ వర్కర్లను,అన్మండ్ వర్కర్స్ ను,మీటర్ రీడర్స్ లను ఆర్టిజన్ లుగా సంస్థలో విలీనం చేసుకొని జీవో నెంబర్ 11 ప్రకారం ఈఎస్ఐ,ఈపీఎఫ్,కనీసవేతనాన్ని ప్రకటించాలి అనే,ఈ డిమాండ్స్ నెరవేరేంతవరకు సమ్మెను అపబోమని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కన్వీనర్ నల్లూరి నరేష్,బట్టు గంగాధర్ కంపెనీ ఆర్గనైజింగ్ సెక్రటరీ,ట్రాన్స్కో తరత సంతోష్,డిప్లమా ఆపరేటర్ రవి మాట్లాడటం జరిగింది. ఈ సమ్మెలో జిల్లా కో కన్వీనర్ అడ్ల మోహన్,ఆర్గనైసింగ్ సెక్రటరీ మురళీజాదవ్, వైస్ ఛైర్మెన్ సబ్బని నవీన్, జిల్లా జాయింట్ సెక్రటరీ అజార్,హరి బాబు,స్వప్న,పద్మ డివిజన్ నాయకులు,సుమారు 500 మంది కి పైగ ఈ సమ్మెలో పాల్గొనడం జరిగింది.

## ఆయన ఎమ్మెల్యేనే కానీ చిల్లిగవ్వ లేదు

### ఆయన ఆస్తిపాస్తులన్నీ మొత్తం అవే మిగిలాయి..

### మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు పై ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" హాట్ కామెంట్స్

### నేను ఎమ్మెల్యేగా గెలిచాక మాజీ ఎమ్మెల్యే "బక్కని" చెప్పింది మర్చిపోను



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 13 :ఆయన షాద్ నగర్ ఎమ్మెల్యేగా పనిచేశారు.. హేమాహేమీలు స్వర్గీయ నందమూరి తారక రామారావు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లాంటి వారు ఉన్న తెలుగుదేశం పార్టీకి తెలంగాణ రాష్ట్రంలో అధ్యక్షుడిగా పగ్గాలు చేపట్టారు.. కానీ ఆయన వద్ద చిల్లిగవ్వలేదు. ఆయన సంపాదించుకున్న ఆస్తిపాస్తులని ఆధ్యాత్మిక చింతనలు మాత్రమే. ఇలాంటి వ్యక్తులు సమాజంలో చాలా అరుదుగా ఉంటారు నిస్వార్థంగా వ్యవహరించే టిడిపి మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు అన్న అంటే నాకు అమితమైన ఇష్టం. ఆయన పొలిటికల్ స్టైల్ వేరు.. ఆయన నడిచే మార్గం గొప్పది. ఇలాంటివారిని ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం నేటి తరాలకు ఎంతైనా ఉంది.. స్వార్థ ప్రయోజనాలతో రాజకీయాలు చేసే నేటి రోజుల్లో బక్కని నరసింహులు లాంటి సహృదయత గల వ్యక్తులు సమాజానికి అరుదుగా లభిస్తారని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్థానిక టిడిపి మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు పై హాట్ కామెంట్స్ చేశారు. సోమవారం కమ్మదనం గురుకుల పాఠశాలలో ఇంటర్ విద్యార్థులకు సన్మానం చేసే క్రమంలో సభలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడారు. ముఖ్యంగా బక్కని నరసింహులు గురించి ఎమ్మెల్యే శంకర్ వివరిస్తూ.. మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు ఎమ్మెల్యేగా ఉన్న సమయం నుండి నేటిదాకా ఆయనను దగ్గరగా గమనిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఎక్కడ కూడా స్వార్థ చింతన లేకుండా సమాజం కోసం ఎల్లప్పుడూ పరితపించే గొప్ప వ్యక్తి నరసింహులు అన్న అని అన్నారు. మాజీ ఎమ్మెల్యే పక్కనే ఆస్తులు అంతస్తులు సంపాదించుకోలేదని ఆయన వద్ద జేబులో ఎప్పుడు చిల్లిగవ్వ కూడా ఉండదని అందరూ అంటుంటారని కానీ ఆ మాట విన్నప్పుడల్లా ఎంతో నిజాయితీ నిబద్ధత గుర్తుకు వస్తుందని ఎమ్మెల్యే అన్నారు. తన జీవితాన్ని సర్వస్వం ఆధ్యాత్మిక చింతన కోసం అంకితం చేసిన బక్కని నరసింహులు నేటికీ రాజకీయాల్లో ఒక మార్గదర్శక మారారని అన్నారు. తను ఎమ్మెల్యేగా గెలిచాక శ్రీ జానంపేట వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మొదటిసారి దర్శనం చేసుకున్నప్పుడు నరసింహులు అన్న ఆశీర్వదించాలని ఆయన చెప్పిన మాటలు ఈనాటికి తనకు గుర్తున్నాయని అన్నారు. తను ఏదైనా చెడు మార్గంలో నడిస్తే తనను కూడా దారిలో పెట్టే హక్కు బక్కని నరసింహులు అన్నకు ఉందని అన్నారు. తను పొరపాటు చేస్తే సరిదిద్దుకోమని నన్ను ఆదేశించే హక్కు ఆయనకు ఉందని అన్నారు. సమాజంలో రాజకీయ విపరీత పొగడల కారణంగా తాను ఏదైనా వంకరటింకర పనులకు వెళితే అనుకోకుండా జరిగితే తనను సన్మార్గంలో పెట్టాల్సిన బాధ్యత కూడా బక్కని నరసింహులు అన్నపై ఉందని ఎమ్మెల్యే శంకర్ తన అభిమానాన్ని విద్యార్థుల ముందు చాటారు. ఎమ్మెల్యే అభిమానానికి బకలీ నరసింహులు తనదైన శైలిలో ధన్యవాదాలు తెలిపారు.

## దివ్యాంగులకు 107 మందికి కావలసిన ఉపకరణాలను చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి చేతుల పంపిణీ



రాజేంద్రనగర్,ఏప్రిల్ 13(నేటి శుభోదయ):శంషాబాద్ మండలంలో శంషాబాద్ మహిళా మండలి కమ్యూనిటీ హాల్లో అలింకో ఆధ్వర్యంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆఫీస్ వారు దివ్యాంగులకు 107 మందికి వారికి కావలసిన ఉపకరణాలను చేవెళ్లే ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఐసిడిఎస్ సిబ్బందికి వారి సేవలను సమర్థవంతంగా నిర్వహించడానికి టీచర్స్ కి ఎంపి చేతుల మీదుగా ఫోన్స్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బిజెపి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి,ఆలింకో చైర్మన్ సూరజ్ కుమార్ పట్నాయక్,రంగారెడ్డి బి డబ్ల్యు ఓ శ్రీలత,మహేశ్వరం ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి శాంతి శ్రీ,సూపర్వైజర్స్ బిక్షపమ్మ,సుగుణ,జ్ఞానేశ్వరి ఐసిడిఎస్ స్టాఫ్ అంగన్వాడీ టీచర్స్ వివిధ గ్రామాల నుండి వచ్చిన దివ్యాంగులు అలింకో ఉద్యోగులు. ఈ కార్యక్రమానికి హాజరయ్యి విజయవంతం చేశారు.